RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్

ప్రజల గొంతుక - నిజం కోసం.. ఆఫ్ ప్రజలు

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శనివారం, మే 9, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 30 | పేజీలు: 8 | వెల : రూ.1



వరంగల్‌లో పురాతన ఆలయం కూల్చివేత వివాదం.. కలెక్టరేట్ కీలక ప్రకటన

## కొడంగల్‌లో తిరుమల తరహాలో

# శ్రీనివాస ఆలయం



మహబూబ్ నగర్, మే 8, ( వాయిస్ టుడే) : కొడంగల్‌లో రూ. 110 కోట్ల ఖర్చుతో పునర్ నిర్మించనున్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి భూమి పూజ చేశారు. కొడంగల్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర భక్తులకు పేదల తిరుపతి గా విరాజిల్లుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. తిరుమలలో అనుసరించే ఆగమశాస్త్ర సంప్రదాయాల ప్రకారమే ఇక్కడ కూడా పూజా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దివంగత ఆగమశాస్త్ర సలహాదారులు సుందరవరదాచార్యుల గుర్తుగా ఒక విడిది కేంద్రానికి వారి పేరు పెట్టాలని సూచించారు. ఆధ్యాత్మికతతో పాటు నియోజకవర్గ రూపురేఖలను మార్చేలా అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని ప్రకటించారు. తాను ఈ స్థాయికి రావడానికి కొడంగల్ కార్యకర్తల రక్తమోడ్చిన శ్రమ, ప్రజల ఆశీర్వాదమే కారణమని సీఎం గుర్తుచేసుకున్నారు. రోజుకు 18 గంటలు కష్టపడుతూ రైతు రుణమాఫీ, సన్నబియ్యం, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరుస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు వలసలకు నిలయమైన కొడంగల్‌లో ఇప్పుడు విద్యా, వైద్య రంగాలు కుదురుకుంటున్నాయని.. మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలు, సైనిక్ స్కూల్ వంటి సంస్థలతో ఏడాదిన్నరలో కొడంగల్ ఎడ్యుకేషన్ హబ్ గా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.కొడంగల్ పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధిపై సీఎం స్పష్టమైన రోడ్ మ్యాప్ ఇచ్చారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ఏడాదిన్నరలోనే పూర్తి చేసి కృష్ణా జలాలను పారించి తీరుతామని స్పష్టం చేశారు. లగచర్ల వద్ద 2300 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడంతో పాటు, ఆరు నెలల్లో సిమెంట్ పరిశ్రమ పనులు ప్రారంభమవుతాయని, తద్వారా స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని వెల్లడించారు. ఎయిర్‌పోర్టు నుంచి కొడంగల్‌కు భారీ రోడ్డు మార్గాన్ని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్న చిన్న రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, నియోజకవర్గ ప్రగతి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సర్పంచ్‌లు ఏ పార్టీ వారైనా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసుకోవాలని సూచించారు. 2009లో తాను నాటిన మొక్క ఇప్పుడు పెద్ద చెట్టుగా మారిందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. 2027 డిసెంబర్ లోగా కొడంగల్‌లో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను పూర్తి చేసి, ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతానని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు.



## బెంగాల్ కొత్త సీఎం సువేందు అధికారి

కోల్ కత్తా, మే 8, (వాయిస్‌టుడే) : పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక మార్పు చోటుచేసుకుంది. దశాబ్ద కాలానికి పైగా సాగిన మమతా బెనర్జీ పాలనకు తెరదించుతూ, నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నేత సువేందు అధికారి బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. కోల్‌కతాలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో సువేందును ఏకగ్రీవంగా నాయకుడిగా ఎన్నుకున్నారు. కేంద్ర నాయకత్వం సూచనల మేరకు, రాష్ట్రంలో సామాజిక సమతుల్యతను కాపాడేందుకు ఇద్దరు ఉప ముఖ్యమంత్రులను నియమించాలని నిర్ణయించారు. ఈ ఇద్దరు డిప్యూటీ సీఎంలలో ఒకరు ఉత్తర బెంగాల్ ప్రాంతానికి చెందిన వారు కాగా, మరొకరు మతువా సామాజికవర్గం లేదా గిరిజన వర్గాల ప్రతినిధిగా ఉండే అవకాశం ఉందని సమాచారం. ఈ ముగ్గురు నేతల ఫార్ములా ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు, వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలని బీజేపీ వ్యూహరచన చేసింది. సువేందు అధికారికి ముఖ్యమంత్రి పీఠం దక్కడం వెనుక ఆయనకున్న క్షేత్రస్థాయి పట్టు , గత ఎన్నికల్లో మమతా బెనర్జీని నందిగ్రామ్‌లో ఓడించిన ధీరత్వం, ఈ ఎన్నికల్లో భవానీపూర్ నుంచి కూడా ఆమెను ఓడించడం ప్రధాన కారణాలని తెలుస్తోంది. బెంగాల్ సంస్కృతిని, స్థానిక సమస్యలను క్షుణ్ణంగా తెలిసిన నేతగా సువేందు వైపు హైకమాండ్ మొగ్గు చూపింది. ముఖ్యంగా రాష్ట్రంలో శాంతిభద్రతల పునరుద్ధరణ, పారిశ్రామికాభివృద్ధిని పరుగులు తీయించడమే లక్ష్యంగా సువేందు తన కార్యాచరణను


(మిగతా 2వ పేజీలో)



ప్రధాని మోదీ పర్యటనతో తెలంగాణలో బీజేపీ మరింత బలోపేతం ::: కిషన్‌రెడ్డి



మొక్కజొన్న రైతుల కష్టాలు ఇంతింతకాదయా.. ::: వేధిస్తున్న గన్ని సంచుల కొరత



రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య కేసు ::: సంచలన విషయాలు వెల్లడించిన సీపీ సజ్జనార్

# పార్టీని సెట్ చేస్తున్న రేవంత్



హైదరాబాద్, మే 8, ( వాయిస్ టుడే) : కాంగ్రెస్ పార్టీలో ఒక సంప్రదాయం ఉంటుంది. అధికారం లేనంతవరకు అధికారం కోసం కొట్లాడుతూ ఉంటుంది. అధికారం దక్కిన తర్వాత పదవుల కోసం ఆ పార్టీలో కొట్లాటలు జరుగుతూ ఉంటాయి. అందువల్లే ఆ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉంటుంది అంటారు. కేవలం రాష్ట్రాలు మాత్రమే కాదు.. కేంద్రంలో కూడా అదేవిధంగా ఉంటుంది. అందువల్లే కాంగ్రెస్ పార్టీని సామాన్య ఓటరు అంతగా నమ్మనిది. కొంతమంది చరిష్మా ఉన్న నాయకులు కాంగ్రెస్ పార్టీకి పెట్టని బలం మాదిరిగా ఉంటారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఆ బలం రేవంత్ రెడ్డి రూపంలో కనిపిస్తోంది.కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బలమైన గొంతు గా రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు కనిపించారు. అందువల్లే ఆయనను తెలంగాణ ప్రజలు ప్రత్యామ్నాయంగా చూశారు. 2023 ఎన్నికల్లో ఆయన ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ స్థానాలు అందించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏలమని కోరారు. తెలంగాణ ప్రజలు తీసుకున్న ఈ నిర్ణయం భారత రాష్ట్ర సమితి సుప్రీం కెసిఆర్ కు మింగుడు పడలేదు. అయినప్పటికీ ప్రజా తీర్పును శిరసా వహించాల్సి ఉంటుంది కాబట్టి తప్పలేదు.తెలంగాణ రాష్ట్ర పగ్గాలు దక్కిన తర్వాత రేవంత్ రెడ్డికి అంత ఈజీగా ఏదీ లేదు. స్వపక్షంలోనే విపక్షం లాగా పరిస్థితి ఎదురయింది. సొంత పార్టీ నేతలు ఇబ్బంది పెట్టారు. ప్రత్యర్థి పార్టీలకు లీకులు కూడా ఇచ్చారు. ప్రభుత్వ పాలసీలను వివాదాస్పదం చేశారు. దీంతో అనేక రకాల వివాదాలు రేవంత్ రెడ్డిని చుట్టుముట్టాయి. ఎప్పుడైతే రేవంత్ రెడ్డి వరుస ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం మొదలుపెట్టారో.. అప్పుడే పరిస్థితి మారిపోయింది. అధిష్టానం కూడా రేవంత్ రెడ్డికి సరెండర్ అయిపోయింది.. దీంతో రేవంత్ రెడ్డి పార్టీ మీద పట్టు సాధించారు. తోక జాడిస్తున్న కొంతమంది పార్టీ పెద్దలకు చుక్కలు చూపించడం మొదలుపెట్టారు. దీంతో పార్టీలో రేవంత్ పెత్తనం పెరిగిపోయింది.ఇప్పుడు ప్రభుత్వంలో కూడా రేవంత్ తన దూకుడు తనం చూపిస్తున్నారు. సంక్షేమ పథకాల విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. ఇప్పటికే ఇందిరమ్మ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో గృహాలను నిర్మించారు. ఇంకా రెండవ దశ, మూడోదశలో కూడా గృహాలు మంజూరు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. దివ్యాంగులకు.. త్రిచక్ర వాహనాలను పంపిణీ చేశారు. రైతులకు సంబంధించి పంట పెట్టుబడి సాయం విషయంలో కాస్త ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ.. వాటిని కూడా అధిగమించే ప్రయత్నం చేస్తున్నారు. సన్న ధాన్యం పండించే రైతులకు బోనస్ ఇస్తున్నారు. ఇవే కాకుండా త్వరలో చౌక దుకాణంలో ప్రజలకు జొన్నలు కూడా ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.. సంక్షేమ పథకాల విషయంలో కొత్త ఒరబడి సృష్టిస్తున్న రేవంత్.. పార్టీ పరంగా నామినేటెడ్ పదవుల విషయంలో కూడా అదే జోరు చూపిస్తున్నారు. ఇప్పటికే ఆయా కులాలకు కార్పొరేషన్లను

(మిగతా 2వ పేజీలో)



## గ్రేటర్‌లో పాగా లక్ష్యంగా

# ఆపరేషన్ ఆకర్ష్..

హైదరాబాద్, మే 8, ( వాయిస్ టుడే) : బెంగాల్‌పై ఫోకస్ చేసి మరీ కొట్టారు. నెక్స్ట్ మిషన్ సౌత్ లో భాగంగా..తెలంగాణపై బీజేపీ కాన్సంట్రేట్ చేసింది. నైజాంలోనూ కాషాయ జెండా ఎగరవేసేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఈ క్రమంలోనే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వత...నరేంద్ర మోదీ తొలి సభ తెలంగాణలోనే జరుగనుంది. ఈ సభా వేదికగా.. బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపనుందా? ఇంతకు కమలనాథులతో టచ్‌లో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలెవరు? మోదీ సభలో చేరికలు ఉండబోతున్నాయనే టాక్ నిజమేనా.. మైండ్ గేమా?తెలంగాణా వార్తలుఆఫ్టర్ ఎ లాంగ్ టైమ్..ప్రధాని మోదీ ఈ నెల 10న తెలంగాణకు వస్తున్నారు. ఇప్పటికే ప్రధాని షెడ్యూల్ టూర్ ఖరారైంది. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. సాయంత్రం 7 గంటల వరకు హైదరాబాద్‌లో టైమ్ స్పెండ్ చేయనున్నారు ప్రధాని. ఇందులో భాగంగా అధికార, పార్టీ కార్యక్రమాలు కూడా ఫిక్స్ చేశారు. పార్టీ కార్యక్రమాల వేదికగా బీజేపీని బలోపేతం చేసేందుకు సిద్ధం అవుతున్నారు. టార్గెట్ తెలంగాణ లక్ష్యంగా పావులు

(మిగతా 2వ పేజీలో)




## మూసీ పునర్జీవం ప్రాజెక్టు క్యాబినెట్ సబ్ కమిటీ భేటీ

హైదరాబాద్ మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో ఈరోజు మూసీ పునర్జీవం ప్రాజెక్టు క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ప్రాజెక్టు పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. మూసీ పునరుజ్జీవనం కేవలం ఒక ప్రాజెక్టు మాత్రమే కాదు, అది మన నగరవాసుల సామాజిక బాధ్యత. ప్రజల ఆస్తులకు, నివాసాలకు కనీస నష్టం కూడా కలగకూడదన్నదే మా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం. అందుకే ఉన్న నిర్మాణాలపై అతి తక్కువ ప్రభావం పడేలా అలైన్ మెంట్ లో మార్పులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు ఫేజ్-1 కోసం సుమారు 7,055 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టనున్నాము. ఇందుకోసం ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) నుండి నిధులు సమకూర్చుకునే చర్చలు విజయవంతమయ్యాయి. మొదటి దశలో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ నుండి బాపుఘాట్ వరకు ఎటువంటి ఆవాసాలు లేని మొదటి ఐదు కిలోమీటర్ల పనులను తక్షణమే ప్రారంభించాలని సూచించారు. నదిలో నీటి నిల్వను పెంచి పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి అత్యాధునిక రబ్బర్ డ్యామ్ నమూనాలను పరిశీలించాము. 2026 ఆగస్టు నాటికి అన్ని అనుమతులు పూర్తి చేసి, డిసెంబర్ 2027 నాటికి

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ ఆఫ్ ప్రజలు

శనివారం, మే 9, 2026

# మొక్కజొన్న రైతుల కష్టాలు ఇంతింతకాదయా..

## వేధిస్తున్న గన్ని సంచుల కొరత



మహబూబ్ నగర్, మే 8, ( వాయిస్ టుడే) : రోజుల తరబడి ధాన్యం విక్రయానికి రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఆరుగాలం కష్టించి పండించి న మొక్కజొన్న పంటను అమ్ముకునేందుకు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మొక్కజొన్న సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగినప్పటికీ, అందుకు అనుగుణంగా అధికారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మార్క్ఫెడ్ ద్వారా పీఏసీఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోళ్లు ప్రారంభించినప్పటికీ గన్ని సంచుల కొరత, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు సరిపడ గోదాములు లేకపోవడంతో కొనుగోలు ప్రక్రియ లో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ. 2400 రైతులకు పూర్తిస్థాయిలో అందడం లేదు.హమాలీ, రవాణా ఖర్చులు అధికంగా ఉండటంతో పాటు సకాలంలో దిగుమతులు జరగక రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారు.దీంతో అనేక మంది రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు మొక్కజొన్న విక్రయిస్తున్నారు. మరికొందరు రూ.25 నుంచి రూ.30 వరకు చెల్లించి బయట గన్ని బ్యాగులను కొనుగోలు చేస్తున్నారు , ధాన్యం నింపినచోట అమాలికి బస్తాకు రూ 25లు, దిగుమతి వద్ద కూడా ఒక్కో బస్తాకు అదనంగా రూ.5 వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఒక క్వింటాల్కు సుమారు రూ.200 నుంచి రూ.300 వరకు అదనపు భారం పడుతోందని తెలిపారు.మండలానికి ఒకే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో రైతులు అధికారులు సూచించిన గోదాములకు ధాన్యం తరలించాల్సి వస్తోంది.అక్కడ దిగుమతికి నాలుగు నుంచి ఐదు రోజుల సమయం పడుతుండటంతో రవాణా ఖర్చులు మూడింతలు అవుతున్నాయని రైతులు వాపోతున్నారు. రాత్రింబవళ్లు రోడ్లపైనే గడుపుతున్నప్పటికీ, గోదాముల్లో స్థలం లేదంటూ ఒకచోటు నుంచి మరొకచోటుకు పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్కడికి వెళ్లాక మళ్లీ వరుసలో నిలబడాల్సి రావడంతో మరింత సమయం వృథా అవుతోంది. ఒక ట్రాక్టర్ ధాన్యం దిగుమతికి సుమారు వారం రోజుల సమయం పడుతోందని రైతులు చెబుతున్నారు.దీంతో అద్దె ట్రాక్టర్లపై ధాన్యం తీసుకువచ్చిన రైతులు కిరాయిలు చెల్లించలేక సతమతమవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సమీపంలోని గోదాములకే ధాన్యం తరలించేలా చర్యలు తీసుకోవాలని, గన్ని సంచులు సకాలంలో అందించి రైతులపై పడుతున్న అదనపు ఆర్థిక భారాన్ని తగ్గించాలని కోరుతున్నారు.

## వరంగల్‌లో పురాతన ఆలయం కూల్చివేత వివాదం.. కలెక్టరేట్ కీలక ప్రకటన



వరంగల్, మే 8, ( వాయిస్ టుడే) : వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం పహాడ్ల అశోక్ నగర్‌లో పురాతన ఆలయాన్ని కూల్చివేసినట్లు వస్తున్న వార్తలపై జిల్లా యంత్రాంగం స్పష్టత ఇచ్చింది. మే 6వ తేదీన కొన్ని మీడియా సంస్థల్లో వచ్చిన కథనాలు తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితులను సమీక్షించేందుకు రెవెన్యూ, పురావస్తు శాఖ , TGEWIDC, సంబంధిత కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర విచారణ చేపట్టారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన 30 ఎకరాల ప్రభుత్వ భూమిని శుభ్రం చేస్తుండగా, దట్టమైన పొదల్లో శిథిలావస్థలో ఉన్న కొన్ని నిర్మాణ అవశేషాలు బయటపడ్డాయి. అయితే, ఆ నిర్మాణాలను కూల్చివేసినట్లుగానీ, ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేసినట్లుగానీ ఎలాంటి ఆధారాలు లేవని అధికారులు నిర్ధారించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం అది ప్రభుత్వ భూమి మాత్రమేనని, దేవాదాయ శాఖకు సంబంధించింది కాదని స్పష్టం చేశారు.పురావస్తు శాఖ అధికారులు ఈ కట్టడాన్ని పరిశీలించి, ఇది రక్షిత దేవాలయం కాదని మరియు పురావస్తు కట్టడాల జాబితాలో నమోదు కాలేదని తేల్చారు. కలెక్టర్ మరియు నర్సంపేట ఎమ్మెల్యే సైతం ఘటనా స్థలాన్ని సందర్శించి, ఆ నిర్మాణానికి పురావస్తు శాఖ గుర్తింపు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చరిత్రకారుల సలహాలతో ఆ నిర్మాణాన్ని అదే ప్రదేశంలో పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఏదైనా సమాచారాన్ని ప్రచురించే ముందు అధికారికంగా ధ్రువీకరించుకోవాలని మీడియాకు, ప్రభుత్వ సమాచారాన్ని మాత్రమే నమ్మాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సమీకృత పాఠశాల నిర్మాణం కోసం 800 ఏళ్ల పురాతన శివాలయం కూల్చివేసిన రేవంత్ ప్రభుత్వం అని సోషల్ మీడియాలో వైరల్ అయింది. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం అశోక్ నగర్ ప్రాంతంలో 800 ఏళ్ల క్రితం కాకతీయ రాజు గణపతి దేవుడి కాలంలో నిర్మించిన శివాలయం కూల్చివేశారని తెలుగు స్క్రైబ్ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రాష్ట్ర పురావస్తు శాఖ పరిధిలో ఉన్న శివాలయాన్ని సమీకృత పాఠశాల నిర్మాణం కోసం బుల్డోజర్‌తో కూల్చడం అన్యాయం అని సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అయ్యాయి. ఇది తెలంగాణ చరిత్రకు మచ్చ అని తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు ప్రచారం జరిగింది. వరంగల్ జిల్లాలో ఎనిమిది వందల సంవత్సరాల క్రితం నాటి ప్రాచీన కాకతీయ శివాలయం ధ్వంసంపై కేంద్రం సీరియస్ అయిందని, దాంతో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ పురావస్తు విభాగం కేసు నమోదు చేసినట్లు సమాచారం. తెలంగాణకు చెందిన ప్రముఖ హ్యూమన్ రైట్స్ న్యాయవాది ఇమ్మనేని రామారావు ఫిర్యాదుతో నేషనల్ మాన్యుమెంట్స్ అథారిటీ స్పందించిందని, 1965లోనే ఈ ఆలయ శాసనాలను హెరిటేజ్ శాఖ నమోదు చేశారని.. తెలంగాణ హెరిటేజ్ చట్టం సెక్షన్ 30 కింద బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వస్తున్నాయి.

## ప్రధాని మోదీ పర్యటనతో తెలంగాణలో బీజేపీ మరింత బలోపేతం: కిషన్‌రెడ్డి

హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మరోసారి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంపై వీరిద్దరికి అవగాహన లేనట్లు ఉందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ. ఈ పన్నెండు ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి అందించిన సహకారంపై తాము ఎప్పుడు చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. హైదరాబాద్‌లో ప్రధాని మోదీ సభ తరువాత తెలంగాణలో మరింత బలోపేతం అవుతామని కేంద్ర మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమం కాదన్నారు.ఇది అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశమని ఆయన పేర్కొన్నారు. రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు మోదీ నేరుగా తెలంగాణలో శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల కంటే ముందే ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన ఖరారు అయిందని చెప్పారు. తమిళనాడులో రాజ్యాంగ బద్ధంగా ఏ ప్రభుత్వం అయినా ఏర్పాటు చేయవచ్చునన్నారు.

## ఫీజు రీఎంబర్స్‌మెంట్‌పై కీలక నిర్ణయం

హైదరాబాద్ మే 8, ( వాయిస్ టుడే) : తెలంగాణ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల దరఖాస్తు ప్రక్రియలో కీలకమైన సంస్కరణలు చేపట్టింది. ఇకపై ట్యూషన్ ఫీజుల కోసం దరఖాస్తు చేసుకోవాలంటే విద్యార్థుల పదో తరగతి మెమోలోని పేరు, ఇంటిపేరు.. వారి ఆధార్ కార్డులోని వివరాలతో కచ్చితంగా సరిపోలాల్సి ఉంటుంది. ఈ రెండింటిలో ఏమాత్రం తేడా ఉన్నా దరఖాస్తు ప్రక్రియ ముందుకు సాగదు. జాతీయ ఉపకార వేతనాల విధానానికి అనుగుణంగా ప్రభుత్వం ఈ కొత్త పద్ధతిని అమలులోకి తెచ్చింది.దరఖాస్తు సమయంలో విద్యార్థులు తమ పదో తరగతి హాల్‌టికెట్ నంబర్, పుట్టినతేదీ, ఉత్తీర్ణులైన సంవత్సరం వంటి వివరాలు నమోదు చేయాలి. ఆ తర్వాత ఆధార్‌లోని పేరు, పదో తరగతి మెమోలోని పేరు సరిపోలితేనే దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమవుతుంది. మొదటి దశ పూర్తయ్యాక విద్యార్థికి ఒక ఐడీ వస్తుంది. అనంతరం మీ-సేవ కేంద్రాల్లో ఆధార్ బయోమెట్రిక్ ప్రాసెస్ పూర్తి చేసి, ఆన్‌లైన్‌లో మిగతా వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. రెన్యువల్ విద్యార్థులకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది.ఈ సంస్కరణలో భాగంగా ప్రభుత్వం మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు ఎస్సీ విద్యార్థులకు అందిస్తున్నట్లుగానే, ఇకపై ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులకు కూడా ట్యూషన్ ఫీజులు, స్కాలర్‌షిప్‌లను నేరుగా వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయనుంది. ప్రతి ఏటా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 12 లక్షల మంది విద్యార్థులు ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకుంటుండగా, ప్రభుత్వం సుమారు రూ.2400 కోట్లు ఖర్చు చేస్తోంది.అధికారిక అంచనాల ప్రకారం సుమారు 20 శాతం మంది విద్యార్థులు తమ ఆధార్ వివరాలను సవరించుకోవాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోగా విద్యార్థులు తమ ఆధార్ కార్డులో పేరు, ఇంటిపేరులో ఉన్న తప్పులను ఈ వేసవి సెలవుల్లోనే సరిచేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. దీంతో పాటు తమ మొబైల్ నంబర్‌ను ఆధార్‌తో, ఆధార్‌ను బ్యాంకు ఖాతాతో తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలి. అన్ని వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే ప్రభుత్వం ఫీజులను మంజూరు చేస్తుంది.

# రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య కేసు సంచలన విషయాలు వెల్లడించిన సీపీ సజ్జనార్

హైదరాబాద్ : జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనూజ హత్యకు గురయ్యారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య గావింపబడిందని తమకు మొదటగా సమాచారం వచ్చిందని తెలిపారు. రిటైర్డ్ డీజీ భార్య తనూజను గురువారం రాత్రి రెండు గంటలకు దుండగులు హత్య చేశారని చెప్పుకొచ్చారు. నేపాలి గ్యాంగ్ పనిగా ప్రాథమికంగా తాము ఒక అంచనాకు వచ్చామని అన్నారు. కొన్ని క్లూస్ లభించాయని..ఆ క్లూస్ ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నేపాలి పనివాళ్లపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**పనిమనిషి కల్పన ఈ హత్య చేసింది**

నేపాలి పని మనుషులు ఇంట్లో ఎవరూ లేనప్పుడు నేరాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. గురువారం రాత్రి రిటైర్డ్ డీజీ ఇంట్లో ఎవరు లేనప్పుడు పనిమనిషి కల్పన అనే మహిళ మరికొందరితో కలిసి ఈ క్రైమ్ చేసిందని తెలిపారు.



నిందితులు వెనుకాల గేటు నుంచి ఇంట్లోకి ప్రవేశించారని పేర్కొన్నారు. ఈ ఘటన సమయంలో పిల్లలు ఇద్దరు పై ఫ్లోర్‌లో ఉన్నారని..తనూజ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్నారని వెల్లడించారు.ఇంట్లో ఉన్న పనిమనిషి కల్పనాతో బయట వ్యక్తులు కాంటాక్ట్ పెట్టుకొని ఈ క్రైమ్ చేశారని చెప్పారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని..నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

**వాళ్లపై నిఘా ఉంచాలి:**

నేపాలి పనిమనుషులు ఇంట్లో ఏడాది, రెండో ఏడాది పనిచేసిన కూడా వాళ్లపై నిఘా ఉంచాలని సీపీ సజ్జనార్ అన్నారు. ఈ కేసును చాలా సీరియస్‌గా తీసుకుంటున్నామని తెలిపారు. చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి ఆమెను ఈ గ్యాంగ్ హత్య చేసిందని చెప్పారు. రిటైర్డ్ డీజీ తల్లి కోసం తనూజ హైదరాబాద్ వచ్చారని తెలిపారు. ఇటీవల రిటైర్డ్ డీజీ తల్లి మరణించారని..అప్పటి నుంచి మృతురాలు తనూజ ఇక్కడే ఉంటున్నారని వివరించారు. ఈ కేసులో ఎంత బంగారం, నగదు పోయిందనే అంశాలపై ఆరా తీస్తున్నామని సీపీ సజ్జనార్ తెలిపారు.

## బెంగాల్ కొత్త సీఎం సువేందు అధికారి

సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. మరోవైపు, కొత్త ప్రభుత్వం కొలువుదీరుతున్నందున కోల్‌కతాలో పండుగ వాతావరణం నెలకొంది. సువేందు అధికారి రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతి కోరనున్నారు. పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభమైంది. రాష్ట్ర బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి ఎన్నికయ్యారు. కోల్‌కతాలో శుక్రవారం జరిగిన బీజేపీ నూతన ఎమ్మెల్యేల సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర పరిశీలకుడిగా హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా... బెంగాల్ బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి పేరును అధికారికంగా ప్రకటించారు. ఈ క్రమంలో బెంగాల్ తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చారిత్రాత్మక విజయం సాధించి, 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు తెరదించిన విషయం తెలిసిందే. మొత్తం 294 స్థానాలకు గాను 207 సీట్లు గెలుచుకొని బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. ఈ నేపథ్యంలో శాసనసభాపక్ష నేత ఎన్నిక కోసం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ సహ పరిశీలకునిగా వ్యవహరించారు.ఈ ఎన్నికల్లో సువేందు అధికారి నందిగ్రామ్‌తో పాటు భవానీపూర్ స్థానం నుంచి కూడా గెలుపొందారు. ముఖ్యంగా భవానీపూర్‌లో తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీపై 15 వేలకు పైగా ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించడం ఆయనకు కలిసొచ్చింది.మే 9న కోల్‌కతాలోని ప్రసిద్ధ బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో సువేందు అధికారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యే అవకాశం ఉంది. సువేందు అధికారి ఎన్నికతో రాష్ట్రంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.శనివారం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.సువేందు అధికారి వయసు 55 ఏళ్లు. ఆయన తండ్రి శిశిర్ అధికారి మాజీ కేంద్ర మంత్రి . 1995లో కాంగ్రెస్‌తో తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించిన సువేందు, ఆ తర్వాత తృణమూల్ కాంగ్రెస్ లో చేరి మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితుడిగా ఎదిగారు. ముఖ్యముగా 2007లో జరిగిన నందిగ్రామ్ భూపోరాటంలో కీలక పాత్ర పోషించి, బెంగాల్‌లో కమ్యూనిస్టుల పాలన అంతమవ్వడానికి, మమత అధికారంలోకి రావడానికి ప్రధాన కారకుడయ్యారు. ఎంపీగా, రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా పనిచేసిన ఆయన, తర్వాతి కాలంలో టీఎంసీలో అభిషేక్ బెనర్జీ ప్రాధాన్యత పెరగడాన్ని నిరసిస్తూ 2020లో బీజేపీలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో సాక్షాత్తు మమతా బెనర్జీని నందిగ్రామ్‌లో ఓడించి దేశవ్యాప్త దృష్టిని ఆకర్షించారు. ఆ తర్వాత పశ్చిమ బెంగాల్ శాసనసభలో ప్రతిపక్ష నేతగా ఉంటూ ప్రభుత్వంపై నిరంతరం పోరాటం సాగించారు. తాజా 2026 ఎన్నికల్లో భవానీపూర్, నందిగ్రామ్ రెండు చోట్లా ఘనవిజయం సాధించడమే కాకుండా, బెంగాల్‌లో తొలిసారిగా బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో అగ్రగామిగా నిలిచారు. క్షేత్రస్థాయిలో అశేషమైన ప్రజాదరణ, మాస్ లీడర్‌గా ఉన్న ఇమేజ్ , పటిష్టమైన వ్యూహరచన సువేందును ఇప్పుడు బెంగాల్ ముఖ్యమంత్రి పీఠం వరకు తీసుకెళ్లాయి.

## పార్టీని సెట్ చేస్తున్న రేవంత్

కేటాయించారు. పదవులు కూడా భర్తీ చేశారు. త్వరలో మిగతా పోస్టులను కూడా భర్తీ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇలా చెప్పుకుంటూ పోతే రేవంత్ రెడ్డి అన్నిటిని సెట్ రైట్ చేసుకుంటూ వస్తున్నారు.దీర్ఘకాల సమస్యగా ఉన్న ఆర్టీసీ కి కొత్త దారిని చూపించారు రేవంత్. అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆర్టీసీ కార్మికులకు బకాయిలను చెల్లించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అంతేకాదు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు ఉన్న సమస్యలు మొత్తం అధిగమించాలని అధికారులకు సూచనలు చేశారు. అతి త్వరలో ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం ఖాయమని రేవంత్ సంకేతాలు ఇస్తున్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల విషయంలోనూ రేవంత్ ఉదారత చూపిస్తున్నారు. అందువల్లే ఉద్యోగులు ఇటీవల ఆయనను సన్మానించారు. ప్రభుత్వ పరంగా ఉన్న బకాయిలను ప్రతినెల 6వేల కోట్ల చొప్పున చెల్లించేందుకు రేవంత్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తద్వారా ఉద్యోగుల సమస్యకు ఒక పరిష్కారాన్ని చూపించారు. పిఆర్సి.. ఇతర సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని రేవంత్ పేర్కొన్నారు. పెరిగిపోయిన అప్పులు.. రాబడి విషయంలో ఏదో అవుతున్న సవాళ్లు.. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు.. ఇన్ని రకాల సమస్యలు ఉన్నప్పటికీ రేవంత్ సావధానంగా వెళ్తున్నారు. తన కాళ్లలో పుల్లలు వేస్తున్నప్పటికీ వాటిని ఏరుకుంటూ ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. ఇదే దూకుడు కనక రేవంత్ కొనసాగిస్తే ఖచ్చితంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ని మించిన స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో పేరు తెచ్చుకుంటారని కార్యకర్తలు అంటున్నారు.

## గ్రేటర్‌లో పాగా లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్..

కదుపుతున్నారు. తెలంగాణలో అధికారంలోకి రావాలంటే సాధారణ ఎన్నికల ముందు జరిగే గ్రేటర్ ఎన్నికలను సెమీ ఫైనల్‌గా భావిస్తున్నాయి అన్ని పార్టీలు. గ్రేటర్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో పాగా వేయడమే లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది. ఇందుకోసం బీఆర్ఎస్ , కాంగ్రెస్ నేతలను పార్టీలో చేర్చుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారట.ఇటీవల మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు బీజేపీ స్టేట్ ఆఫీస్‌కు రావడం పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబంతో కలిసి ఢిల్లీలో నరేంద్ర మోదీని కలిశారు. దీంతో బీఆర్ఎస్‌లో ఒక్కసారిగా కలకలం రేగింది. మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబంతో సహా కమలం గూటికి చేరేందుకు రెడీ అయ్యారన్న వార్తలు వస్తున్నాయి. అయితే బీజేపీలో చేరికపై మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి క్లారిటీ ఇచ్చినా..వారి కుటుంబం వేస్తున్న అడుగులు బీజేపీలో చేరేలా ఉన్నాయనే చర్చ నడుస్తోంది. ఇప్పుడు ఇదే అంశం బీఆర్ఎస్‌లోనూ చర్చకు దారి తీసిందంటున్నారు. నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అల్లుడు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి కొడుకు భద్రారెడ్డి, కోడలు ప్రీతిరెడ్డి బీజేపీలో చేరబోతున్నారా అనే ఊహాగానాలు మొదలయ్యాయి. బీజేపీ నేతలు కూడా ఈ అంశంపై నర్మగర్భంగా స్పందిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.ఇక గ్రేటర్‌లో కీలకంగా ఉన్న కాంగ్రెస్ నేతలే లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్‌కు తెర లేపేందుకు సిద్ధమయ్యారట కమలనాథులు. గ్రేటర్ పరిధిలో ఉన్న ఒక్కరిద్దరు కాంగ్రెస్ సీనియర్ నేతలను చేర్చుకునేలా పావులు కదుపుతున్నారట. జీహెచ్ఎంసీ, మల్కాజ్ గిరి కార్పొరేషన్, సైబరాబాద్ కార్పొరేషన్ పరిధిలో పాగా వేసేలా బలమైన నేతలను తమ వైపునకు తిప్పుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారట. నరేంద్ర మోదీ సభ వేదికగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలను బీజేపీలోకి తీసుకోవడం ద్వారా ఆ రెండు పార్టీలకు షాక్ ఇవ్వాలనే ప్లాన్ నడుస్తోందట.వార్తా సేవలుమోదీ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న స్టేట్ బీజేపీ లీడర్లు..ఇక మోదీ సభకు ముందు, ఆ తర్వాత అన్నట్టుగా పార్టీ దూకుడు పెంచాలని డిసైడ్ అయ్యారట. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో ఉన్న బలమైన నేతలను, ఆయా పార్టీలో ఉన్న అసంతృప్త నేతలను ఐడెంటిఫై చేసి వారిని దశల వారీగా కమలం గూటికి చేర్చుకోవాలనేది ప్లాన్ అంటున్నారు. మరి మోదీ సభ వేదికగా బీజేపీలో చేరేదెవరో చూడాలి.

## మూసీ పునర్జీవం ప్రాజెక్టు క్యాబినెట్ సబ్ కమిటీ భేటీ

ఈ బృహత్తర ప్రాజెక్టును పూర్తి చేయడమే మా లక్ష్యమని అన్నారు. నార్సింగి నుండి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్, మురుగు నీటి శుద్ధి కేంద్రాలు మరియు వరద నియంత్రణ గోడల నిర్మాణంలో ఐఐటి, జెఎన్ టియూ వంటి సంస్థల సాంకేతిక సహకారంతో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశాం. అభివృద్ధి మరియు ప్రజల హితం సమాంతరంగా సాగుతూ, హైదరాబాద్ రూపురేఖలను మార్చేలా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దుతామని అన్నారు.

RNI No: TGTEL/25/A2549 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక



# కమర్షియల్ ఎల్ పీజీ సిలిండర్ ధరల భారీ పెరుగుదలపై ప్రధాని జోక్యం చేసుకోవాలి

### తెలంగాణ స్టేట్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. వెంకట్ రెడ్డి



హైదరాబాద్, మే 08: కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలలో జరిగిన అపూర్వమైన పెరుగుదల కారణంగా వేలాది చిన్న ఆహార విక్రేతలు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, హోటల్స్, బేకరీలు మరియు రోడ్డు పక్కన ఉన్న భోజన కేంద్రాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ విషయంపై ప్రధాని నరేంద్ర మోడీ తక్షణ జోక్యం చేసుకోవాలని తెలంగాణ స్టేట్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎస్. వెంకట్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ స్టేట్ హోటల్స్ అసోసియేషన్ ప్రతినిధి బృందం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్రావు ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

ఇటీవల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలు భారీగా పెరగడం వల్ల చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న ఆహార వ్యాపార నిర్వహకులు తీవ్రమైన ఆర్థిక ఒత్తిడికి గురయ్యారు. ఈ సంస్థలు ప్రధానంగా మధ్యతరగతి కుటుంబాలు, విద్యార్థులు, హాస్టల్ నివాసితులు, కూలీలు, రోజువారీ వేతనదారులకు అందుబాటు ధరలో ఆహారం అందిస్తున్నాయి. మార్కెట్లో ధరల సున్నితత్వం కారణంగా ఇంధన వ్యయం పెరిగినా, ఆహార ధరలను అనుపాతంగా పెంచడం వీరికి సాధ్యపడటం లేదు. చాలా మంది వ్యాపారులు అధిక ధరలకు ఎల్పీజీ సిలిండర్లు కొనుగోలు చేస్తున్నారని సమాచారం. దీనివల్ల వారి వ్యాపార నిర్వహణ కష్టసాధ్యమవుతోంది. కొన్ని చిన్న సంస్థలు మూసివేయబడే పరిస్థితి ఏర్పడింది లేదా వంట కోసం కట్టెలు మరియు బొగ్గు వంటి పర్యావరణానికి హానికరమైన ప్రత్యామ్నాయాలను ఉపయోగించే ప్రమాదం ఉంది.

ఈ సమస్య కేవలం వాణిజ్య పరమైనది మాత్రమే కాదు, ఇది నేరుగా కింది అంశాలకు సంబంధించినది:

1. వేలాది చిన్న వ్యాపారుల జీవనోపాధి
2. తక్కువ ఆదాయం గల ప్రజలకు అందుబాటు ధరలో ఆహారం అందుబాటులో ఉండటం
3. చిన్న ఆహార సంస్థలకు సబ్సిడీ / మద్దతు వ్యవస్థల అవసరం
4. బ్లాక్ మార్కెట్ దోపిడీ మరియు కృత్రిమ కొరత నివారణ
5. సూక్ష్మ మరియు చిన్న ఆహార వ్యాపారాలను మూసివేత మరియు ఆర్థిక పతనం నుండి రక్షించడం

అదనంగా, కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్లపై ప్రస్తుతం 18% జీఎస్టీ విధించబడుతోంది. తరచుగా ధరలు పెరగడం మరియు అధిక జీఎస్టీ కారణంగా హోటల్ మరియు ఆతిథ్య రంగాలలో అవసరమైన సేవల ఖర్చు మరింత పెరిగింది. కనీసం 5% జీఎస్టీ రేటు ఐటీసీ సౌకర్యంతో అమలు చేయాలని మనవి. మీ సమయోచిత జోక్యం ఆహార, హాస్పిటాలిటీ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలకు గొప్ప ఉపశమనం కలిగిస్తుంది. ఈ విషయాన్ని సానుభూతితో మరియు అత్యవసరంగా పరిగణించబడుతుందని ఆశిస్తున్నామని వారు తెలిపారు.



## మే 10న వస్తున్న మోడీ రాక ను అడ్డుకుంటాం

### టి.సత్య ప్రసాద్, ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి

నాచారం (వాయిస్ టుడే ): మేడ్చల్ జిల్లా సమితి (ఏఐవైఎఫ్) అఖిలభారత యువజన సమైక్య విలేకరుల సమావేశం ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీ. సత్యప్రసాద్ ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చెయ్యడానిని వ్యతిరేకిస్తున్నాం, నరేందర్ మోడీ 2కోట్ల ఉద్యోగ అవకాశాలు ఇస్తానని కనీసం 2000 ఉద్యోగాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఇటు తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య పెరగడంతో నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మే 10న తెలంగాణకు వస్తున్న సందర్భంగా విభజన హామీలు, తెలంగాణకు రావలసిన నిధులు కేటాయించకపోవడం వంటి విషయాల పై నిరుద్యోగులు మరియు ప్రజలు రోడ్లమీద కొచ్చి తమ నిరసన తెలియజేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సల్మాన్ బిగ్, జిల్లా ఉపాధ్యక్షుడు గిరిబాబు, ఏవైఎఫ్ నేతలు సురేష్, అర్జున్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జాతి వృషభాలను అందించనున్న రాజస్థాన్ ప్రభుత్వం

### తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్




హైదరాబాద్, మే 08: గోవంశ సంరక్షణ, జాతి అభివృద్ధికి తెలంగాణ లోని గోశాలల కోసం ఉత్తమ జాతి వృషభాలను అందించేందుకు రాజస్థాన్ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ తెలిపారు. శుక్రవారం నగరంలో జరిగిన 'గ్లోబల్ రాజస్థాన్ అగ్రిటెక్ మీట్' కార్యక్రమంలో గోశాల ఫెడరేషన్, 'లవ్ ఫర్ కౌ' సంస్థల ప్రతినిధి బృందం రాజస్థాన్ పశుసంవర్ధక, డెయిరీ, గోపాలన శాఖ మంత్రి జోరారామ్ కుమావత్ ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాచిగూడ ప్రాంతానికి చెందిన లవ్ ఫర్ కౌ ట్రస్టీ రితీష్ జాగిర్దార్, మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ.. పాలలో నాణ్యత పెంచడానికి, దేశీ ఆవుల జాతిని మెరుగుపరచడానికి రాజస్థాన్ శ్రేష్టమైన వృషభాలను ఉచితంగా అందించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ విషయంలో మంత్రి జోరారామ్ కుమావత్ సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు. రాజస్థాన్ ప్రభుత్వ నిర్ణయం పట్ల తెలంగాణ లోని గోపాలకులు. గోశాలల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఇది గో సంరక్షణ దిశగా పడిన ఒక గొప్ప ముందడుగు అని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖేష్ చౌహాన్, దిలీప్ పాలివాల్, జస్రాజ్ శ్రీశ్రీమాల్,

# కచ్‌కు డైరెక్ట్ రైలు ప్రారంభించాలి

### ఆర్. కృష్ణయ్యకు వినతి పత్రం అందజేసిన రితీష్ జాగిర్ధర్



హైదరాబాద్, మే 08: ప్రాణి మిత్ర రమేష్ జాగీర్దార్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్యను ఆయన నివాసంలో కలిసి, హైదరాబాద్, సికింద్రాబాద్ నుండి భుజ్ లేదా గాంధీధామ్ (కచ్) వరకు డైరెక్ట్ రైలు సర్వీసును ప్రారంభించాలని కోరుతూ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ రోజు ఇక్కడ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో, సంస్థ ఉపాధ్యక్షుడు పారస్ జాగీర్దార్ మాట్లాడుతూ, కచ్ (భుజ్)కు నేరుగా రైలు సర్వీసును ప్రారంభించాలని కోరుతూ జాగీర్దార్ ఫౌండేషన్ వ్యవస్థాపక మంత్రి రిద్ధిష్ జాగీర్దార్ మరియు కోశాధికారి తోరల్ జాగీర్దార్, రాజ్యసభ ఎంపీ మరియు దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యుడు ఆర్. కృష్ణయ్యకు ఒక వినతిపత్రాన్ని సమర్పించారని తెలిపారు.

వినతిపత్రాన్ని సమర్పిస్తూ, రిద్ధిష్ జాగీర్దార్ ఇలా పేర్కొన్నారు: గుజరాత్‌లోని కచ్ మరియు దాని పరిసర ప్రాంతాల నుండి సుమారు 5 లక్షల మంది ప్రజలు హైదరాబాద్, సికందరాబాద్‌తో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాలలో స్థిరపడ్డారు. వీరిలో కచ్ జైనులు, కచ్ పటేళ్లు, కచ్ బ్రాహ్మణులు, కచ్ గుర్జర్లు, గుజరాతీ పటేళ్లు, లేవా పటేళ్లు, కద్వా పటేళ్లు మరియు ఇతరులు ఉన్నారు. వీరు మతపరమైన కార్యక్రమాలు, సామాజిక సమావేశాలు మరియు వివాహాల కోసం తమ కుటుంబాలతో కలిసి తరచుగా ఈ ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారు. అంతేకాకుండా, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ నుండి పెద్ద సంఖ్యలో తెలుగు మాట్లాడే ప్రజలు గుజరాత్‌లోని కచ్‌లో ఉన్న సంఘీ సిమెంట్స్, అదానీ పోర్ట్, కండ్లా పోర్ట్, నలియా ఎయిర్‌వేస్, టాటా పవర్ మరియు అదానీ పవర్ వంటి ప్రధాన పరిశ్రమలలో ఉపాధి పొందుతున్నారు. దురదృష్టవశాత్తు, హైదరాబాద్ మరియు కచ్ మధ్య ప్రత్యక్ష రైలు సర్వీసు లేకపోవడం వల్ల, ఈ ప్రయాణికులు అధిక ప్రయాణ ఛార్జీలను భరించాల్సి వస్తోంది మరియు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి గణనీయమైన సమయాన్ని వెచ్చించాల్సి వస్తోంది. ఈ ప్రజలు తమ మాతృభూమికి, పని ప్రదేశానికి చేరుకోవడానికి చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

కచ్‌తో పాటు సికందరాబాద్ నుండి సోమనాథ్ వరకు ప్రతిరోజూ ఒక రైలును నడపాలని తోరల్ జాగీర్దార్ రాజ్యసభ ఎంపీని కూడా అభ్యర్థించారు. ఈ విషయమై గతంలో కూడా కచ్ కమ్యూనిటీ వారు మాజీ రైల్వే మంత్రి పీయూష్ గోయల్, సురేష్ ప్రభు, సి.కె. జాఫర్ షరీఫ్, బండరి దత్తారేయ, కె.హెచ్. మునిష్పా, మాజీ రైల్వే సహాయ మంత్రి సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ కేంద్ర రైల్వే మంత్రి మమతా వెనర్జీ, దినేష్ త్రివేది, సురేష్ ప్రభు, మాజీ ఎస్‌సిఆర్ జనరల్ మేనేజర్ జి.ఎన్. అస్థానా, రవీంద్ర గుప్తా, వినోద్‌కుమార్ యాదవ్ తదితరులను కలిసి వినతిపత్రాలు సమర్పించారని ఆయన అన్నారు. గత సంవత్సరం ప్రస్తుత రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కూడా కలిసి, ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. గత 21 సంవత్సరాలుగా, ఈ విషయమై అనేక మంది మంత్రులకు, అధికారులకు వినతిపత్రాలు సమర్పించబడ్డాయి. ఆర్. కృష్ణయ్య వెంటనే రైల్వే మంత్రి గౌరవనీయులైన అశ్విన్ వైష్ణవ్‌కు లేఖ రాశారు, ఆయన ఈ విషయాన్ని రాజ్యసభలో లేవనెత్తుతానని హామీ ఇచ్చారు. కచ్, గుజరాతీ మరియు జైన వర్గాల వారి ఈ ప్రత్యేక అభ్యర్థనను వీలైనంత త్వరగా నెరవే ర్చడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌కు ఒక ప్రత్యేక రైలును ప్రారంభించాలని తాను కోరుకుంటున్నానని, మరియు కచ్ ప్రజల ఈ చిరకాల డిమాండ్‌ను వీలైనంత త్వరగా నెరవేరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.



## ఛలో పరేడ్ గ్రౌండ్స్ గోడ పత్రికను ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు

నాచారం (వాయిస్ టుడే):మే 10వ తేదీన మన ప్రియతమ నేత, ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు విచేస్తున్న సందర్భంగా బీజేపీ నాయకులు రామువర్మ ఆధ్వర్యంలో ఛలో పరేడ్ గ్రౌండ్స్ గోడ పత్రికను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలను జాతికి అంకితం చేయనున్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ బహిరంగ సభలో తెలంగాణ ప్రజలు, బిజెపి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. మోదీకి స్వాగతం పలికేందుకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, వెంకటేష్ గౌడ్, గణేష్ ముదిరాజ్, అనిత, అనూష, సతీష్ రెడ్డి, కరుణాకర్, జాడి రమేష్ , దేవా, గోవర్ధన్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాకతీయ నగర్ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మే 8(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజా సమస్యలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, ఆయన సానుకూల స్పందనతో బాచుపల్లి ప్రాంతం కాకతీయ నగర్ కాలనీలో మంజూరు చేయించారు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ రోడ్డు నిర్మాణంతో కాకతీయ నగర్ కాలనీలో వాసులకు, విద్యార్థులకు మరియు రాకపోకలకు పెద్ద ఎత్తున ఉపశమనం కలగనుంది. అనంతరం కాకతీయ నగర్ కాలనీ వాసులు, ఈ అభివృద్ధి పనులకు చొరవ చూపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమంతన్న , అలాగే ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ వీరేందర్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, జిత్తు, రాజేందర్, కాలనీ వాసులు రవి కృష్ణ, రమేష్ కోటి, దశరథ పాల్గొన్నారు.



## "నియమం, నిష్ఠ, భక్తి అయ్యప్ప మార్గం మనిషిని మహోన్నతునిగా తీర్చిదిద్దుతుంది

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

కుత్బుల్లాపూర్ మే 8(వాయిస్ టుడే ): 128 – చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై హరిహరసుతుడు అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరేష్ చిట్యాల, రవీందర్ రెడ్డి, ఎల్లారెడ్డి, నిడికొండ శివ, సూర్యచంద్ర, జితేందర్ రెడ్డి, పెంటయ్య, స్థానిక నాయకులు దేగ కృష్ణమూర్తి, సాంబయ్య, శ్రీధర్ గౌడ్, బీసు వెంకటేష్ గౌడ్, శ్రీశైలం యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.



## రోడామేస్త్రి నగర్ డివిజన్ పరిధిలో లెనిన్ నగర్ నూతన అధ్యక్షుడిని సన్మానించిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మే 8(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని రోడా మేస్త్రి నగర్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి లెనిన్ నగర్ కాలనీ అధ్యక్షుడికి జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన పింగళి రాజిరెడ్డి షాపూర్ నగర్ లోని నివాసంలో మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అధ్యక్షుడిగా విజయం సాధించిన రాజిరెడ్డి శుభాకాంక్షలు అభినందనలు తెలియపరుస్తూ, కాలనీ అభివృద్ధికి నూతన అధ్యక్షుడు మరియు వారి కార్యవర్గం కృషి చేయాలని ప్రభుత్వం తరఫున కాలనీలో మౌలిక వసతులు అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం తరఫు న కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న అంతర్గత రోడ్లు మరియు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ వంటి సమస్యలను మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు, దీంతో వారు అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత తొందరగా ఈ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు..ఈ కార్యక్రమంలో లెనిన్ నగర్ కాలనీ సభ్యులు తార సింగ్, రామ్ నరసయ్య, రవీందర్ రెడ్డి, వనం రాజు, అజయ్, పద్మ, భాగ్య, రత్న, కల్పన తదితరులు పాల్గొన్నారు..

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
శనివారం 9 మే 2026

# ఘనంగా బి సి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు





జమ్మికుంట మే 8 (వాయిస్ టుడే): శుక్రవారం రోజు పొన్నం ప్రభాకర్ 58వ జన్మదిన సందర్భంగా దేశిని కోటి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణం లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. అలాగే జమ్మికుంట గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర రమేష్ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ అన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దేశిని కోటి, సుంకరి రమేష్ మాట్లాడుతూ నాడు ఎంపీగా ఉన్నప్పుడు పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్లో తెలంగాణ బిల్లు పెడుతున్న సందర్భంలో ఆంధ్ర నాయకులు ఆయన పై పెప్పర్ స్ప్రే దాడి చేసినప్పటికీ ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రం బిల్లును పోరాటం చేశారు, ఇప్పుడు బీసీ సంక్షేమ శాఖ మంత్రి అయినప్పటినుండి బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రుల ఎమ్మెల్యేల సహాయ సహకారాలు తీసుకొని అసెంబ్లీలో తీర్మానం చేసి ఎంతో కృషి చేశారు అన్నారు. ఢిల్లీలో సైతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు అని, బీసీలకు రిజర్వేషన్ రావాలని రాజకీయంగా బీసీ నాయకత్వం బలపడాలని బీసీ విద్యార్థులకు సీట్లు రావాలని బిసి యువకులకు ఉద్యోగాలు రావాలని బీసీ రిజర్వేషన్ పెంచాలని అనేకమైన కార్యక్రమాలు తీసుకున్నారు, అలాగే జమ్మికుంట పట్టణంలో నాడు ఎంపీగా ఉన్నప్పుడు ఆదర్శ రైల్వే స్టేషన్, ఎస్ టి ఓ ఆఫీసు తీసుకొచ్చారు అన్నారు. ప్రజల మన్ననలతో ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ రానున్న రోజుల్లో ఇంకా ఉన్నతమైన పదవులు రావాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగురి సదయ్య, సతీష్ రెడ్డి, సాయిని రవి, పూదరి రేణుక శివ కుమార్ , భాగ్యలక్ష్మి, ఎండి సలీం, పంజాల అజయ్, కౌన్సిలర్లు దిడ్డి రాము ,చందా రాజు, మాచర్ల రాజు, ఒగ్గు రమేష్, ఎగిత అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు, సూర్య, మాజీ కౌన్సిలర్లు బొంగుని వీరన్న, రావికంటి రాజు, పిట్టల రమేష్, మాజీ దేవస్థాన డైరెక్టర్ రామ్ రెడ్డి, దుబ్బ మల్లన్న కమిటీ చైర్మన్ ముద్దమల రవి, చిన్నింటి నాగేందర్ , రాకేష్ , ప్రసాద్, రాజు ఖలీల్, సునీల్, శివకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి సజ్జు, ప్రవీణ్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.




## కేటీఆర్ పర్యటన ఫ్లెక్సీల వివాదం.. బీఆర్ఎస్ నాయకులకు బెయిల్

### బిఆర్ఎస్ లీగల్ సెల్ టీంను అభినందించిన దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, మే 8: ఉమ్మడి హనుమకొండ -వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన గులాబీ తోరణాలు, ఫ్లెక్సీలను జీడబ్ల్యూఎంసీ సిబ్బంది తొలగించడంతో గులాబీ కార్యకర్తలు వరంగల్ మున్సిపల్ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరసన తెలిపిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులపై అధికార పార్టీ కాంగ్రెస్ ప్రోత్సాహంతో పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసినట్లు బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ కేసు నిమిత్తం బీఆర్ఎస్ నాయకులను వరంగల్ సెకండ్ ఎంఎం కోర్టులో హాజరుపర్చగా, అనంతరం రిమాండ్ విధించారు. అయితే బీఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు కేసును సమర్థంగా వాదించి నాయకులకు బెయిల్ మంజూరు చేయించారు. ఈ కేసులో సీనియర్ న్యాయవాదులు వద్దిరాజు గణేష్, తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, శ్యామ్‌సుందర్ రావు, గుర్రాల వినోద్ కుమార్, శ్రీరాం కిరణ్ కుమార్, వసంత్, రవి శ్రీనివాస్, బొల్లం నాగరాజు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ లీగల్ సెల్ న్యాయవాదులను అభినందించారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు మరో అవకాశం

### - జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునస్వామి




జమ్మికుంట, మే 8 (వాయిస్ టుడే) : రాష్ట్రంలోని ప్లాట్ల యజమానులకు తెలంగాణ ప్రభుత్వం మరో గొప్ప అవకాశం కల్పించిందని, పెండింగ్‌లో ఉన్న లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) ఫీజుల చెల్లింపులపై ఏకంగా 25 శాతం భారీ రాయితీని ప్రకటిస్తూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసినట్లు కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఎల్ఆర్ఎస్ -2020 కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్లాట్ యజమానులకు ఈ వెసులుబాటు ప్రభుత్వం కల్పించినట్లు ఆయన తెలిపారు. 2026 మే 1 నుంచి జులై 31వ తేదీ వరకు మూడు నెలల కాలంలో ఫీజు చెల్లించే వారికి మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందని స్పష్టం ఆయన స్పష్టం చేశారు. సాధారణ మధ్య తరగతి ప్రజలకు ఆర్థికంగా పెద్ద ఊరటనిస్తూనే, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదన్నారు. ఈ అరుదైన అవకాశాన్ని ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకొని తమ ఆస్తులను క్రమబద్ధీకరించుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో వేల సంఖ్యలో ఉన్న ప్లాట్ల యజమానులకు భారీగా ఆర్థిక ప్రయోజనం చేకూరనుందని ఆయన తెలిపారు.




## ఎస్సీ సెల్ అధ్యక్ష పదవి నియామకం కోసం దరఖాస్తుల స్వీకరణ

రాజన్న సిరిసిల్ల జిల్లా, మే 08, (వాయిస్ టుడే); ఎస్సీ సెల్ కార్య వర్గ పునర్వ్యవస్థీకరణ లో భాగం గా రాష్ట్రం లోని అన్ని జిల్లాల ఎస్సీ సెల్ కార్యవర్గాలను రద్దు చేసిన దరిమిలా నూతన కార్యవర్గాల నియామకం కొరకు సిరిసిల్ల జిల్లా లోని డిసిసి కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుని నియామకం కొరకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ తో పాటు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్సీ సెల్ పరిశీలకులు గా కొరివి అరుణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భం గా డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ, పార్టీ కష్ట కాలంలో పనిచేసిన వారికి తగిన గుర్తింపు నిచ్చేలా అధ్యక్ష నియామకం ఉంటుందని తెలిపారు. అనంతరం ఉమ్మడి జిల్లా ఎస్సీ సెల్ పరిశీలకులు కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ లో మూడు సంవత్సరాల కు పైగా పని చేసిన అనుభవం, నిబద్ధత గా పనిచేసిన వారిని గుర్తించి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గా నియమించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి ఈనెల 10వ తారీఖు వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఆకునూరు బాలరాజు, జిల్లా ఆర్టీఏ మెంబర్ సంగీతం శ్రీనాథ్ (వింకు), కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ కిరణ్, జిల్లా నాయకులు, కార్యకర్తలు,పలు మండలాల నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

### - ఇల్లందకుంట దేవాలయంలో ప్రత్యేక పూజలు

ఇల్లందకుంట, మే 8 (వాయిస్ టుడే): తెలంగాణ బి సి సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం ను ఇల్లందకుట మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చన నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ది కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి కనుమల్ల రామకృష్ణ, సీనియర్ నాయకులు కనుమల్ల సంపత్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం ఇల్లందకుంట మండల కేంద్రంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. పొన్నం ప్రభాకర్ కళాశాల కన్వీనర్ నుంచి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్ష పదవి వరకు బాధ్యతలు చేపట్టి విద్యార్థి లోకానికి సేవలు అందించారని, అలాగే కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడు అని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ ఎంపీ గా అనేక అభివృద్ధి కార్యక్రమాలను అందించిన ఘనత పొన్నం ప్రభాకర్ ది అని, హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట రైల్వే స్టేషన్ ను ఆదర్శ స్టేషన్ గా అభివృద్ధి చేసిన ఘనత పొన్నం ప్రభాకర్ ది. ఎంపీ గా పార్లమెంట్లో తెలంగాణ వాణిని వినిపించి, పెప్పర్ స్ప్రే కు గురై ప్రాణాలను లెక్క చేయకుండా తెలంగాణ కోసం పార్లమెంటులో పోరాడిన నాయకుడు పొన్నం ప్రభాకర్ అని తెలిపారు. తెలంగాణ లో ప్రజా ప్రభుత్వంలో మంత్రిగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ప్రజలకు అందిస్తున్న నాయకుడు పొన్నం అని కొనియాడారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ది శివకుమార్, కోడం రజిత, రఘుపతి రెడ్డి, ఆరే రమేష్ రెడ్డి, గూడెపు ఓదెలు, గొడుగు మానస, గుండారపు సాయికుమార్, మీస రాజయ్య, మేడద తిరుపతి రెడ్డి, గోరుకుంట్ల స్వామి, మూడేళ్ల రమేష్, మారేపల్లి వేణు, మంకు ఐలయ్య, భోగం పృథ్వీరాజ్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, జక్కు కుమారస్వామి, శాతాల మధు, మోతుకూరి శ్రీనివాస వెంకటేష మరియు తదితరులు పాల్గొన్నారు.ద



## ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బోల్సా గ్రామ సర్పంచ్ సి హెచ్ సుదర్శన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 08: నిర్మల్ జిల్లా తానూర్ మండలం లోని బోల్సా గ్రామ పంచాయతీ కి చెందిన వడఝురి గ్రామానికి చెందిన సిందే.ఉత్తం పాటిల్ ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బోల్సా గ్రామపంచాయతీ సర్పంచ్ సి హెచ్ సుదర్శన్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి వారికి ఎల్లు ఇచ్చి ఆదుకోవడం జరుగుతుంది. ఇలాంటి స్కీమ్ ఏ రాష్ట్రంలో కూడా లేదని తెలియజేశారు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి, నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖానాపూర్ ఎమ్మెల్యే వేడమ బొజ్జు పటేల్ కి ముథోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రామారావు పటేల్కి,మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పాటిల్ గ్రామ పంచాయతీ ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు వారితోపాటు సచిన్ పటేల్ గ్రామపంచాయతీ డు సభ్యులు దిగంబర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని హరితహారంపై సమగ్ర విచారణ జరిపించాలి




రాజన్న సిరిసిల్ల జిల్లా, మే 08, (వాయిస్ టుడే); సిరిసిల్ల మున్సిపల్ పరిధి లో గత పది సంవత్సరాల కాలం నుండి హరితహారం పేరు మీద లక్షల మొక్కలు నాటి వాటి నిర్వహణ బాధ్యత కాంట్రాక్టర్కు అప్పగించడం జరిగింది. సదరు కాంట్రాక్టర్ పెట్టిన మొక్కలను పట్టించుకోకపోవడం వలన కరెంటు వైర్ల కింద పెట్టడం వలన చాలా వరకు పెట్టిన మొక్కలన్ని చనిపోవడం లేదా కొట్టివేయడం జరిగింది. ఇట్టి మొక్కలకు సంరక్షణ బాధ్యత మరియు నీరు పెట్టే బాధ్యత తీసుకున్న సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన పెద్ద ఎత్తున మొక్కలు చనిపోయినవి. లక్షలాది రూపాయల మెయింటెనెన్స్ బిల్లులు తీసుకున్న కాంట్రాక్టర్ అవినీతి బాగోతం పై మున్సిపల్ అధికారులు తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం డిమాండ్ చేశారు. ఇట్టి హరితహారం బాగోతం పై మున్సిపల్ అధికారులు విచారణ జరుపకపోయినట్టయితే ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు గుజ్జే దేవదాస్,సలేంద్రి ఎల్లయ్య, తిరుపతి, పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 08: దాన్ని కొనుగోలు విషయంలో నిర్లక్ష్యంగా ఇబ్బందులకు గురిచేస్తుంది సోను బిజెపి మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి విమర్శించారు. శుక్రవారం సోన్ మండల కేంద్రంలో పాటు ఆయా గ్రామాల్లో దాన్యం కొనుగోలు కే ంద్రాలను సందర్శించిన ఆయన మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు లో తీవ్ర జాప్యం జరుగుతుందని మండిపడ్డారు. గని సంచులు లారీలు కొలతతో రైతులు కేంద్రాల వద్ద పడి జాబులు కాస్తున్నారు అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోతుందని చేశారు వెంటనే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను నుండి తరలించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సోన్ మండల బిజెపి అధ్యక్షులు మార గంగారెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చాత దేశాయి బీడీ సెంటర్‌లో కార్మికుల సంబరాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 08: తెలంగాణ రాష్ట్రంలో బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీలు చుట్టే కార్మికులు, బీడీ ప్యాకర్లు, బట్టీవాలా, చెన్నివాలా, బీడీ చాటర్స్, ట్రై పిల్లర్, క్లర్క్ మొదలగు కేటగిరీలకు చెందిన బీడీ కార్మికుల వేతన ఒప్పందం 30.04.2026న ముగిసింది. కొత్త వేతన ఒప్పందం కోసం నిన్న 07.05.2026న బీడీ కార్మిక సంఘాలకు బీడీ యాజమాన్య సంఘంతో హైదరాబాద్ లోని స్వాగత్ గ్రాండ్ హోటల్ లో చర్చలు జరిగినాయి. ఈ చర్చల్లో బీడీ ప్యాకర్లకు నెలకు 4500 రూ, నెలసరి ఉద్యోగులకు 2200 రూ చొప్పున వేతనాల పెంపు మరియు బీడీలు చుట్టే కార్మికులకు వెయ్యి బీడీలకు 6.00 రూ చొప్పున కూలి రేట్ల పెంపుకు అగ్రిమెంట్ కుదిరింది. తేదీ. 01.05.2026 నుండి తేదీ 30.04.2028 వరకు అమల్లో ఉంటుంది అని ఆమె చెప్పడం జరిగింది.బీడీ కార్మికుల ఐక్యత, పోరాటం వల్లనే కూలీరేట్లు పెరిగాయనీ బీడీ కార్మికుల కనీస వేతన జి ఓ అమలుకై పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మికులు దేవిదాస్, భోజన్న, బాబా, రాములు, సాయిలు, శంకర్ శేఖర్, ముత్తావ్వా, లక్ష్మి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల వేతనాల పెంపుదలతో, నిర్మల్ జిల్లా కేంద్రంలో టపాకాయలు పేలుస్తూ, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు

**ఈ వేతనాల పెంపుకార్మికుల విజయం**

**తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న**



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) మే 08: హైదరాబాదులో జరిగిన చర్చల్లో,బీడీ కార్మికుల వేతనాల పెంపుదలతో నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోఫీ నగర్ బీడీ ఫ్యాక్టరీ ముందు కార్మికులు టపాసులు పేలిస్తూ స్వీట్లు పంచుకు తింటూ విజయోత్సవ సభలో ఏర్పాటు చేశారు. ముందుగా చర్చల్లో పాల్గొన్న తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న గారికి పూలమాలవేసి శాలువతో సత్కరించి సన్మానం చేశారు ఈ సందర్భంగా కే రాజన్న మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా పట్టుదలతో ఉండడంతో ఈ విజయం సాధించామని ఇది కార్మికుల విజయమని రాజన్న అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మంది బీడీ కార్మికులకు ప్రయోజనం కలుగుతుందని 1000 బీడీకి ఆరు రూపాయలు బీడీ ప్యాకర్స్ నెలకు 4500 చాటన్ కార్మికులకు 2200. రూపాయలు పెరగడం చాలా గొప్ప విషయమని అన్నారు. బీడీ కార్మికుల అనేక సమస్యలకు మా యూనియన్ కార్మికుల పక్షాన కొట్లాడి అనేక విజయాలు సాధించిందని రాష్ట్రంలో అర్హులైన బీడీ కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవన భృతి అమలు చేయాలని, రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, వాగ్దానం. అమలు చేయాలని బీడీ కార్మికుల కనీస వేతనాలు జీవోను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీడీ పరిశ్రమలు పనిచేస్తున్న అన్ని కేటగిరీల కార్మికులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవన భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమను నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తూ బీడీ పరిశ్రమపై 28 శాతం జీఎస్టీ విధించిందని కొంత తగ్గించినప్పటికీ మళ్లీ సెంట్రల్ ఎక్సైజ్ పన్ను వసూలు చేస్తుందని అన్నారు.దీనితో బీడీ పరిశ్రమ రోజు రోజు క్షీణించిపోయి నెలకు 8,9 రోజుల పని అది సగం రోజుకే పరిమితమైందని కనీసం 26 రోజుల పని కల్పించాలని లేనియెడల కార్మికుల్ని ప్రభుత్వాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కె లక్ష్మి. టి యు సి ఐ జిల్లా నాయకులు కిషన్. పోశెట్టి. శ్రీనివాస్. రాజేందర్. ఎల్లయ్య. లక్ష్మి. కమల. విజయ. తశ్రీన్.లక్ష్మి. రుక్మ. తదితరులు పాల్గొన్నారు. బీడీ పరిశ్రమలోని వివిధ కేటగిరీలకు చెందిన కార్మికుల నూతన వేతన ఒప్పందంపై హైదరాబాద్ లో స్వాగత్ గ్రాండ్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో బీడీ పరిశ్రమ యాజమాన్యాలకు మరియు బీడీ కార్మిక సంఘాలకు మధ్య ఉదయం నుండి సాయంత్రం వరకు సుదీర్ఘంగా జరిగిన ఈ చర్చలలో బీడీ పరిశ్రమలో పనిచే స్తున్న బీడీ ప్యాకింగ్ కార్మికులకు నేలకు రూ 4500 – రూ, (చాటన్ , బట్టి వాలా )ఇతర నెలసరి జీతాల ఉద్యోగులకు నెలకు రూ 2200 – రూ,మరియు బీడీలు చుట్టే కార్మికులకు 1000 బీడీలకు రూ 6- 00 పెంపుదలకు బీడీ యాజమాన్య సంఘాలకు మరియు బీడీ కార్మిక సంఘాలకు మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం మే ఒకటో తేదీ 1.5. 20 26 నెల నుండి ఈ వేదన ఒప్పందం అమల్లోకి వస్తుంది. ఈ ఒప్పందం వల్ల తెలంగాణలో ఏడు లక్షల మంది బీడీ కార్మికులకు ప్రయోజనం కలుగుతుందని వారు తెలిపారు.ఈ చర్చలలో ది తెలంగాణ బీడీ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హితేంద్రభాయ్ ఉపాధ్యాయ, రష్మికాంత్ పటేల్, రమన్ భాయ్ , తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ల రాజన్న (నిర్మల్) , శ్రీశైలం (సిద్దిపేట్) రాష్ట్ర సహాయ కార్యదర్శి మామిడ్యాల వెంకటి (నిజామాబాద్ ), జిందం ప్రసాద్ (కరీంనగర్)రాష్ట్ర కోశాధికారి డి రాజేశ్వర్ నిజామాబాద్) ఇతర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఉత్తమ్ దంపతులు

**వారిని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదు**

**కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు**

కోదాడ,మే 8. (వాయిస్ టుడే ప్రతినిధి): కోదాడ,హుజుర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఉత్తమ్ దంపతులు అహర్నిశలు కృషి చేస్తున్నారని వారిని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీ నాయకులు లేదని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి ఫలితంగానే రాష్ట్రంలో పేదలకు సన్నబియ్యం,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు అవుతున్నాయని,అలాగే నీటి ప్రాజెక్టులు కట్టి రైతులకు ఎంతో లబ్ధి చేకూరుస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన అవినీతి ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టులో చేసిన అవినీతిని మీ పార్టీ నాయకురాలు కవిత విమర్శించిందని, ఆత్మ విమర్శన చేసుకుని అధికారం లేదనే బాధతో ఉత్తమ్ దంపతులపై ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు.గత ప్రభుత్వంలో కోదాడ నియోజకవర్గంలో ఏ పదవి కావాలన్నా, పని కావాలన్నా డబ్బులు,గిఫ్ట్ లు లేనిదే పని చేయని ఆ నాయకులు, ఈ రెండు నియోజకవర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఉత్తమ్ దంపతులపై విమర్శలు మానుకోవాలని దమ్ము, ధైర్యం ఉంటే అభివృద్ధిపై చర్చకు రావాలని సవాలు విసిరినారు.ఈ కార్యక్రమంలో లెఫ్ట్ కెనాల్ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి సుధీర్ తిరుపతమ్మ, వైస్ చైర్మన్ బషీర్, కోదాడ, అనంతగిరి మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి,ముస్కు శ్రీనివాసరెడ్డి, నాయకులు ముత్తవరపు పాండురంగారావు, పార సీతయ్య, చింతలపాటి శ్రీనివాసరావు, బాల్ రెడ్డి, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు,చలపాటి శివకృష్ణ,యలమందుల నరసయ్య,నాగేంద్రమ్మ, చైతన్య నాయక్,వంగూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

## సేవలో 'హ్యాట్రిక్'.. వరుసగా మూడోసారి పెళ్లి కానుక అందజేసిన సర్పంచ్ సలీమా ఖాసీం

**ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా సర్పంచ్ సలీమా ఖాసీం**



ముదిగొండ మండలం మే 8 వాయిస్ టుడే: రాజకీయాల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో న్యూ లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ సలీమా ఖాసీం సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీని అక్షరాలా అమలు చేస్తూ, నిరుపేద కుటుంబాల్లోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు పెద్ద దిక్కుగా నిలుస్తున్నారు. తాజాగా శుక్రవారం గ్రామానికి చెందిన తెరగొర్ల వాణి వివాహ సందర్భాన్ని పురస్కరించుకుని, సర్పంచ్ వరుసగా మూడోసారి పెళ్లి కానుకను అందజేసి తన సేవా హ్యాట్రిక్‌ను పూర్తి చేశారు.గత మార్చిలో కొట్టే శ్రీవాణి, మే నెల ఆరంభంలో పెరుమాళ్ళ దీప్తి వివాహాలకు సాయం అందించిన ఆమె, నేడు తెరగొర్ల వాణి వివాహానికి 50 కేజీల బియ్యం మరియు విలువైన చీరను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. "పదవి అనేది ఒక బాధ్యత మాత్రమేనని, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే తనకు అసలైన సంతృప్తినిస్తుందని" పేర్కొన్నారు.సొంత నిధులతో వరుసగా మూడు కుటుంబాలకు అండగా నిలిచిన సర్పంచ్ సలీమా ఖాసీంపై ముదిగొండ మండల వ్యాప్తంగా, న్యూ లక్ష్మీపురం గ్రామస్తులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

# బక్రీద్ సందర్భంగా శాంతి సమావేశం

**పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీసుల సూచనలు**

**చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తాం.**

**గుర్తించిన ప్రదేశాల్లోనే కుర్బాన్ చేయాలి**

**సోషల్ మీడియాలో అపోహలు వ్యాప్తి చేయొద్దు**

**జగిత్యాల డిఎస్పీ పురుషోత్తం రెడ్డి**



రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ పోలీస్ స్టేషన్‌లో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతి సమావేశం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. కుర్బాన్ కార్యక్రమాలు గుర్తించిన ప్రదేశాల్లోనే నిర్వహించాలని, ఎవరూ రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించకూడదని స్పష్టం చేశారు.ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఎవ్వరూ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించారు. లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలగకుండా అందరూ సహకరించాలని కోరారు. అలాగే పనికిరాని, అపోహలు కలిగించే సమాచారాన్ని సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేయవద్దని సూచించారు. బెల్లాల్, బోర్నపల్లి ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సీఐ సుధాకర్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు బక్రీద్ సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, మున్సిపల్ అందించే కవర్లను సక్రమంగా వినియోగించాలని ముస్లింలకు సూచించారు. వ్యర్థాలను సక్రమంగా డంపింగ్ యార్డ్‌కు తరలించేందుకు ట్రాక్టర్లు సిద్ధంగా ఉంచాలని అన్నారు. తహసీల్దార్ నాగార్జున మాట్లాడుతూ సామరస్యంతో సమస్యలను పరిష్కరించుకుని పండుగలను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్ ప్రజలు వ్యక్తిగత కక్షలు మానుకుని ప్రశాంత వాతావరణంలో పండుగలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ పండుగకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఏఈ నవీన్ విద్యుత్ సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్ఐ సుధీర్ రావు గతంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా అందరూ కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు రాకేష్ నాయక్, కల్లెడ చిన్న ధర్మపురి,పుర్రె శ్రీధర్, హిందూ మరియు ముస్లిం మత పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



## కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 08: నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కల్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద వారి ఇంట్లో పెద్దన్నాల అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారు.రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా, ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం అన్నారు మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ బస్సులు, వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నాం అన్నారు.నూతన పీఏసీఎస్ చైర్మెన్ మరియు డైరెక్టర్లకు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో అధికారులు, లబ్ధిదారులు గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే08: ధాన్యం కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని బీజేపీ మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం సోన్ మండల కేంద్రంతో పాటు మాదాపూర్, పాక్ పట్ల, సిద్ధుల కుంట, జాప్రాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని మండిపడ్డారు గని సంచులు లారీల కొరతతో రైతులు కేంద్రల వద్ద పడిగాపులు కాస్తున్నారని, అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోతోందని అన్నారు. వెంటనే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి తరలించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హరీష్ రెడ్డి సర్పంచులు రాచకొండ సాగర్, రాజు రెడ్డి, సిహెచ్ గంగాధర్,బి నరేష్, మేకల మల్లేష్,చిట్టిమల్ల ఉదయ్, ముత్కపల్లి నరేష్ భువనగిరి నర్సయ్య, సుంచు సవీన్, పోశెట్టి, అమృత్, ప్రవీణ్ కళ్యాణ్, రామ్ రెడ్డి, గంగయ్య తదితరులున్నారు.



## నిర్మల్ మండలం లోని వివిధ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే08: నిర్మల్ మండలం లోని మంజులపూర్, చిట్యాల, కౌట్ల( కే ) గ్రామ లలో నిర్మల్ వ్యవసాయ మార్కెట కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మంజులపూర్ గ్రామం లో మెప్మా ఆధ్వర్యంలో ఒకటి డీసీఎంస్ ఆధ్వర్యంలో మరొకటి, చిట్యాల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో కౌట్ల. కే గ్రామం లో డీసీఎంస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ మేరకు రైతులకు చేరువలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడమే గాక మద్దతు ధరను ఇచ్చి కొనుగోలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఆత్మ చైర్మన్ రాంరెడ్డి, మంజులపూర్ కౌన్సిలర్ లు నరేష్, విజయ లక్ష్మి చిట్యాల సర్పంచ్ సుప్రియ వెంకటరెడ్డి నిర్మల్ రూరల్ తహసీల్దార్ ప్రభాకర్ ఎంపీడీఓ శ్రీనివాస్ గౌడ్ ఐకేపీ ఏపీఎం అరుణ, రామకృష్ణ, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## అటవీ శాఖ అధ్వర్యంలో చెక్ పోస్టులను ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే08: నిర్మల్ జిల్లా: ఖానాపూర్ నియోజకవర్గంలోని అటవీ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన చెక్ పోస్టులను ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ .ముందుగా టెంకాయ కొట్టి,జెండా ఊపి చెక్ పోస్ట్ వద్ద వాహనాలను ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు నియోజకవర్గంలో అటవీ శాఖ అధ్వర్యంలో కడెం మండలం పాండవపూర్,జన్నారం మండలం ఇందిన్ పల్లి, తపల్పూర్ మరియు ఉట్నూర్ మండలం కొత్తగూడ మొత్తం 4 చెక్ పోస్టులు ప్రారంభించాం అని ,అటవీ సంరక్షణ పర్యావరణ పరి రక్షణ దృష్ట్యా అధికారులు ఈ చెక్ పోస్టులను గతంలోనే ఏర్పాటు చేసిన అప్పటికి లోకల్ వాహనాలను మినహాయించాలనే ఉద్దేశంతో ఆ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇప్పుడు నియోజకవర్గంలో రోజు తిరిగే లోకల్ వాహనాలకు మినహాయింపు కలిగిస్తూ చర్యలు చేపటి నేడు ప్రారంభిస్తున్నాం అన్నారు.అటవీ అధికారులు ప్రజలకు , వాహనదారులకు అందుబాటులో ఉంటూ రక్షణగా నిలవాలన్నారు, అటవీ జంతువులు,సంపద పరిరక్షణకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ జిల్లా అధికారులు స్థానికులు , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
శనివారం 9 మే 2026



## శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యం!

**– ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తా**

**– సుల్తానాబాద్ నూతన సీఐ రంజిత్ రావు**

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా మే 8 వాయిస్ టుడే : శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానని సుల్తానాబాద్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన పొన్నమనేని రంజిత్ రావు పేర్కొన్నారు. గతంలో సుల్తానాబాద్ లో విధులు నిర్వహించిన సీఐ సుబ్బారెడ్డి హైదరాబాద్ మల్టీ జోన్ ఐజి కార్యాలయానికి బదిలీ కాగా, వరంగల్ జిల్లా శాయంపేటలో విధులు నిర్వహిస్తున్న రంజిత్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం సర్కిల్ పరిధిలోని ఎస్సైలు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవలందిస్తానని, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యమన్నారు. సర్కిల్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా మత్తు పదార్థాలు గంజాయి వంటివి శాశ్వతంగా నిర్మూలించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని సుల్తానాబాద్, కాల్వ శ్రీరాంపూర్, పొత్కపల్లి, ఎలిగేడు, జూలపల్లి ఎస్ఐలు పి.చంద్రకుమార్, దీకొండ రమేష్, ఎస్. వెంకటేష్, సీహెచ్ సనత్ కుమార్, ఎల్.మధుకర్ తోపాటు సుల్తానాబాద్- 3ఎస్సై అశోక్ రెడ్డి, సర్కిల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మంచిరామి గ్రామ ప్రజల కల నెరవేర్చిన ఆర్టీసీ ఎండీకి ఘన సత్కారం



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మే-08 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మండలంలోని మంచిరామి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి,ఐపీఎస్ రిటైర్డ్ అధికారి ఉప్పు తిరుపతి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఉప్పు తిరుపతి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎన్నో ఏళు ్లగా ఎదురుచూస్తున్న రవాణా సమస్యను గుర్తించి బస్సు సౌకర్యం కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కొత్త బస్సు సేవలతో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు గ్రామ ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.అలాగే గ్రామ అభివృద్ధికి తోడ్పడే విధంగా తెలంగాణ ఆర్టీసీ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజల తరపున తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..



## నందికొండ మున్సిపాలిటీలో హౌసింగ్ సెన్సెస్‌కు రంగం సిద్ధం: కిట్ల పంపిణీ

**మే 11 నుంచి నందికొండలో ఇంటింటి గణన**

**31 బ్లాక్‌ల్లో 24 మంది ఎన్యూమరేటర్లు**

నాగార్జునసాగర్ మే 8 వాయిస్ టుడే: నందికొండ మున్సిపాలిటీ పరిధిలో 2027 ఇండ్ల గణన చేయుటగాను అవసరమైన సెన్సెస్ కిట్ లను సూపర్వైజర్లకు మరియు ఎన్నిమరేటర్లకు మునిసిపల్ ఛార్జ్ ఆఫీసర్ అశోక్ రెడ్డి చేతులమీదుగా మరియు సీనియర్ అసిస్టెంట్ సాయి భరద్వాజ్ మరియు ఫీల్డ్ ట్రైనర్ పాపిరెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయనైనది ఈ సందర్భంగా నందికొండ చార్జ్ ఆఫీసర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ మొదటగా గణన గృహాలను గుర్తించి గణన గృహాలను లెక్కిస్తారు మొత్తం మున్సిపాలిటీని 31 బ్లాక్లుగా విభజించి 24 మంది ఎన్యూ మరేటర్లను మరియు నలుగురు సూపర్వైజర్లను అలాట్ చేయడం జరిగింది మీరందరూ మే 11 నుండి హౌసింగ్ సెన్సెస్ మొదలుపెస్తారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరు ఎంప్లాయిస్ విధిగా తమ యొక్కగృహాల సెల్ఫ్ ఎన్యూ మ రే షన్ పూర్తి చేయాలని కోరినారు అంతేకాకుండా విద్యావంతులైన వారందరు తమ యొక్క సెల్ఫ్ ఎన్యూమరేషన్ పూర్తి చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకట్ రమణ, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, పాపిరెడ్డి, మరియు ఇతర ఏన్యూమరే టర్స్ పాల్గొన్నారు.

# జడ్చర్లలో భక్తిశ్రద్ధలతో ఏకశిలా హనుమాన్ ప్రతిష్ఠా మహోత్సవాలు





**రెండో రోజు ఘనంగా హోమాలు**

మహబూబ్నగర్ జిల్లా మే 8 (వాయిస్ టుడే) : జడ్చర్లలో పట్టణంలో నిర్వహింపబడుతున్న శ్రీ ఆంజనేయ స్వామి ఏకశిలా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలలో రెండవ రోజు శుక్రవారం శాంతి పాఠం, ద్వార తోరణ ధ్వజ కుంభ ఆరాధనలు, హోమాలు వేద ఘోషల నడుమ వైభవంగా జరిగాయి. పట్టణంలోని పి.వి.ఆర్ ఎస్టేట్ లో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఏకశిలా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు రెండవ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి వేద పండితులు మంత్రోచ్ఛారణలతో శాంతి పాఠం, ద్వార తోరణ పూజ, ధ్వజ కుంభ ఆరాధన నిర్వహించారు. అనంతరం మండల ఆరాధన, స్థాపిత దేవతా హోమం, మూల మంత్ర హోమం, పరివార హోమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపించారు. సాయంత్రం జలాధివాస కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

శనివారం ఉదయం 9గంటల 45 నిమిషాలకు శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారి కరకమలములచే యంత్రస్థాపన, విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, నేత్ర ఉన్మీలనం, దిష్టి కుంభం, ప్రథమ దర్శనం వంటి ప్రధాన ఘట్టాలు జరగనున్నాయి. ప్రముఖ నిపుణులు డాక్టర్ పెరుమాళ్ళ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి దివ్య ఆశీస్సులతో జరుగుతున్న ఈ మహోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు.

## జడ్చర్లలో జోరుగా మట్టి రవాణా మట్టి మాఫియాపై చర్యలు తప్పవు

**ఎమ్మార్వో నర్సింగ్ రావు**



మహబూబ్నగర్ జిల్లా మే 8 (వాయిస్ టుడే) : జడ్చర్ల మండల పరిధిలోని కరివేన ప్రాజెక్ట్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి మాఫియా విచ్చలవిడిగా రెచ్చిపోతోంది.రాత్రి పగలు అనే తేడా లేకుండా జేసీబీలతో మట్టిని తవ్వి టిప్పర్లలో యథేచ్ఛగా తరలిస్తున్నారు. అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో మాఫియా ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది.కెమెరాకు చిక్కిన టిప్పర్: తెల్లవారుజామున కరివేన ప్రాజెక్ట్ మరియు ఉదండాపూర్ రిజర్వాయర్ సమీపంలో మట్టిని లోడ్ చేస్తున్న టూ06 ఖజ 8752 నంబర్ గల భారత్‌బెంజ్ టిప్పర్ కెమెరాకు చిక్కింది. మైనింగ్ శాఖ నుంచి ఎలాంటి పర్మిట్, రవాణాకు ట్రాన్సిట్ పాస్ లేకుండానే ఈ టిప్పర్ మట్టిని తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఒక్కో టిప్పర్‌కు రూ.4000 నుంచి రూ.5000 వరకు వసూలు చేస్తూ రోజుకు వందల ట్రిప్పులు తిప్పుతున్నారని సమాచారం.ప్రాజెక్ట్‌కే ముప్పు: ప్రాజెక్ట్ పరివాహక ప్రాంతంలో, కాలువ గట్ల వెంబడి ఉన్న మట్టిని కూడా వదలకుండా తవ్వేస్తున్నారు. దీంతో ప్రాజెక్ట్ కట్ట బలహీనపడి భవిష్యత్తులో పెను ప్రమాదం పొంచి ఉందని నీటిపారుదల శాఖ మాజీ ఇంజనీర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల తీరుపై మండిపాటు:పట్టపగలే దోపిడీ జరుగుతున్నా రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖలు పట్టించుకోవడం లేదు. ఫిర్యాదు చేసినా చర్యలు లేవు. మాఫియాకు అధికారుల అండదండలు లేకుండా ఇది సాధ్యం కాదు" అని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓవర్‌లోడ్ టిప్పర్లతో గ్రామీణ రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయి.వెంటనే జిల్లా కలెక్టర్, జిల్లాఎస్పీ స్పందించి కరివేన ప్రాజెక్ట్ ఇటు ఉదండాపూర్ రిజర్వాయర్ జరుగుతున్న మట్టి దోపిడీపై విచారణ జరిపించాలని, టూ06 ఖజ 8752 టిప్పర్ యజమానితో పాటు మాఫియా వెనుక ఉన్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జడ్చర్ల ఎమ్మార్వో నర్సింగ్ రావు వివరణ కూరగా మాఫియాకు అనుమతి లేవు అక్రమ మట్టి తరలించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎమ్మార్వో తెలిపారు.

## ఆడబిడ్డ పెళ్లి కానుకగా ఆర్థిక సాయం అందజేత

**హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి**



ఝరాసంగం మే 08 (వాయిస్ టుడే) : జహీరాబాద్ మండల పరిధిలోని హుగ్గేల్లీ గ్రామంలో సామాజిక బాధ్యతతో ముందుకు వస్తున్న సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి. మరోసారి తన మాట నిలబెట్టుకున్నారు.ఎన్నికల సమయంలో గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం(శ్రీమతి మోముల సంగీత-పాండురంగా రెడ్డి) కుమార్తె శృతి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పెళ్లికానుకగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి. మాట్లాడుతూ గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు తన వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని తెలిపారు.ఈసందర్భంగా వధువు కుటుంబ సభ్యులు తమ కుమార్తె పెళ్లికి సహాయం అందించిన సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, సీనియర్ నాయకులు మునిందర్ రెడ్డి, రాములు, పాండు.ముదిరాజ్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ అంతర్జాతీయ తలసీమియా దినోత్సవం

**తలసీమియా బాధితులకు అండగా హనుమకొండ రెడ్ క్రాస్**

**పాలకవర్గాన్ని అభినందించిన ఎంపీ డా.కడియం కావ్య**

హనుమకొండ,వాయిస్ టుడే: హనుమకొండ రెడ్ క్రాస్ భవన్‌లో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం మరియు అంతర్జాతీయ తలసీమియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. కార్యక్రమానికి ముందు ఎంపీ ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను సందర్శించి అక్కడి వృద్ధులతో ముచ్చటిస్తూ క్యారం బోర్డు ఆడి వారిలో ఉత్సాహం నింపారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ తలసీమియా వార్డును సందర్శించి చికిత్స పొందుతున్న చిన్నారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అంతర్జాతీయ తలసీమియా దినోత్సవం సందర్భంగా తలసీమియా బాధితులకు పండ్లు పంపిణీ చేసి వారికి రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలను అభినందించారు. ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనాంట్ చిత్రపటానికి ఎంపీ కావ్య మరియు పాలకవర్గ సభ్యులు పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను కొనసాగించారు. ఈ సందర్భంగా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన 20 మంది కార్మికులకు కిచెన్ సెట్లు మరియు బ్లాంకెట్లను ఎంపీ,రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు.

అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ రక్తకేంద్రం,తలసీమియా కేంద్రం,జనరిక్ మెడికల్ షాప్ నిర్వహణలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీ యమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రెడ్ క్రాస్ సేవలు ఎల్లప్పుడూ ముందుంటాయని పేర్కొన్నారు. ప్రస్తుత వేసవి కాలంలో రక్తకేంద్రాల్లో రక్త కొరత అధికంగా ఉంటుందని,అదే సమయంలో అనేక మంది రోగులు నిరంతరం రక్తంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా తలసీమియా మరియు సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న వారికి తరచూ రక్త మార్పిడి అవసరమవుతుందని,వారికి రక్తం కేవలం అవసరం మాత్రమే కాకుండా ప్రాణాధారమని అన్నారు. ఈ నేపథ్యంలో యువత,సేవా సంస్థలు,స్వచ్ఛంద సంస్థలు విస్తృతంగా రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్త కొరత లేకుండా చూడాలని పిలుపునిచ్చారు. రక్తదానంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హనుమకొండ రెడ్ క్రాస్ పాలకవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా తాను రెడ్ క్రాస్ సభ్యత్వం స్వీకరించి సంస్థ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యను రెడ్ క్రాస్ పాలకవర్గం రెడ్ క్రాస్ క్యాప్,శాలువా,షీల్డ్‌లతో ఘనంగా సత్కరించింది. హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.విజయ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనాంట్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ సంవత్సరం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం థీమ్ "ఖఅఙవస అఅ ఎబఝఅఙఎ" అని పేర్కొన్నారు. అదే రోజున అంతర్జాతీయ తలసీమియా దినోత్సవాన్ని కూడా నిర్వహిస్తున్నామని..ఈ సంవత్సరం తలసీమియా దినోత్సవం థీమ్ "ఇకపై దాగి ఉండదు--నిర్ధారణ కాని వారిని కనుగొనడం, కనిపించని వారికి మద్దతు" అని వివరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి,రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి శ్రీనివాస్ రావు,జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్,పొట్లపల్లి శ్రీనివాస్ రావు,బిళ్ల రమణా రెడ్డి,భూపాలపల్లి రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి,డెమో అశోక్ రెడ్డి,మాతా శిశు సంక్షేమ ప్రోగ్రామ్ అధికారిణి డాక్టర్ రుబీనా అఫ్రోజ్,రెడ్ క్రాస్ శాశ్వత సభ్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ పవర్ ప్లాంట్ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం,మే- 08 ( వాయిస్ టుడే ): లాభంతో కూడిన వ్యాపారం సృష్టించుకొని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని, ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం ఎర్రుపాలెం మండలం, రాజుపాలెం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద నిర్మాణంలో ఉన్న ఒక మెగావాట్ సామర్థ్యపు సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. సౌర విద్యుత్ ప్లాంట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులు, సాంకేతిక అంశాలు, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ప్రస్తుత పనుల పురోగతిని కలియతిరుగుతూ పరిశీలించారు. ఇంజనీర్స్, ప్లాంట్ నిర్మాణం, భవిష్యత్ విద్యుత్ సరఫరా అంశాలను జిల్లా కలెక్టర్ కు అధికారుల వివరించారు. ఖమ్మం జిల్లా మహిళ సమైక్య సభ్యురాలకు ప్లాంట్ నిర్వాహణ, ఆదాయం, వ్యయం, ఋణం తీర్చడం, పొదుపు, ఇతర మహిళాలకు ఉపాది అదాయం కల్పించడం పై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ,లి సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించడంతో పాటు మహిళా సాధికారతకు బలమివ్వడం పథకం యొక్క ముఖ్య లక్ష్యమని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చే త్వరలో ప్రారంభించుకొనే పవర్ ప్లాంట్‌కు అవసరమైన అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు.

ప్లాంట్ నిర్వహణ ఎలా చేయాలనే దానిపై పూర్తి అవగాహన మహిళ సంఘాలకు కల్పించాలని సూచించారు. ప్రాజెక్ట్ పై ఉన్న భయాన్ని పోగొట్టి, నమ్మకం కలిగేట్టు శిక్షణ ఇవ్వాలన్నారు. మండల సమాఖ్యకు రోజువారీ నిర్వహణపై షెడ్యూల్ ఇవ్వాలన్నారు. రిజిష్టర్ల నిర్వహణ, రీడింగ్స్ నమోదు, ప్రతిరోజు చేపట్టాల్సిన పనులపై పూర్తి అవగాహన రావాలన్నారు. సమైక్యలకు ఆదాయ మార్గం ప్రత్యేక దృష్టి పెట్టి సోలార్ ప్యానెల్స్ శుభ్రంగా ఉంచాలని, అన్ని నిర్వహణ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రాజెక్ట్ ఖర్చులో బ్యాంక్ ఋణ సౌకర్యం కల్పిస్తూ ఇందులో సబ్సిడీ కూడా ప్రభుత్వం ఇస్తుందని కలెక్టర్ అన్నారు. నాలుగు సంవత్సరాల వరకు లోన్ నిర్వహణ ఉంటుందని, ఋణం తీరిన తర్వాత నుండి మహిళా సమైక్య సభ్యులకు ఆదాయం వస్తుందని తెలిపారు. చైతన్య మండలి మహిళా సమాఖ్యలు పదిమందికి ఉపాధి, ఆదాయం కల్పిస్తూ, నిర్వహణను పకడ్బందీగా చేపట్టి, రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆనతరం ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డెయిరి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సందర్శించారు. పాల సేకరించే విధానం, నాణ్యత ప్రమాణాల ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా మహిళలకే పాడి పశువులు అందించి, పాల సేకరణ నుంచి ప్యాకింగ్, బై ప్రోడక్ట్ (వెన్న, మజ్జిగ, పెరుగు, నెయ్యి, స్వీట్స్) ఉత్పత్తి, మార్కెటింగ్ చేసి లాభాలు పొంది మహిళలు పంచుకోనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా శక్తి యూనిట్ ల గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు, చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచన సరళి రావాలని, తక్కువ రిస్క్ తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు నేర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో కొండపల్లి శ్రీరామ్, రెడ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ పి. అజయ్ కుమార్, డిఆర్డీవో ఎపిడి జయశ్రీ, ఏడిఏ విజయచందర్, ఎర్రుపాలెం తహసీల్దారు ఉషాశారద, ఏఎంసి చైర్మన్ బండారు నర్సింహారావు, సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, చైతన్య మహిళా సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జనగణన పకడ్బందీగా చేపట్టాలి

తొర్రూరు మే 8 (వాయిస్ టుడే) : జనగణన పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో జనగణన చేపట్టే సిబ్బందికి శుక్రవారం కమిషనర్ సెన్సస్--2027 మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.... డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణన ఇదేనని తెలిపారు. మొదటి దశలో మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు ఇళ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ 2027 ఫిబ్రవరిలో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు. ప్రభుత్వ పథకాలను రూపకల్పనకు, వివిధ సంక్షే మ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జనగణన చాలా ఉపయోగ పడుతుందని తెలిపారు. ఆరోగ్య, అక్షరాస్యత, జనాభా, లింగ నిష్పత్తి, వలసలు, ఉపాధి నివాస స్థితి తదితర అంశాల వివరాలు జనగణనతో ప్రభుత్వం వద్ద ఉంటాయని వెల్లడించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు. ఈనెల 10వ తేదీలోపు https://se.censud.gov.in వెబ్ సైట్ లో స్వీయ గణన పూర్తి చేసుకోవాలని సూచించారు. స్వీయ గణన అనంతరం ఐడి నెంబర్ ను ఎన్యూమరేటర్ కు చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ కే దర్గా హుస్సేన్, ప్రవీణ్ రెడ్డి, పవన్ కళ్యాణ్, ప్రసన్న కుమార్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఎఫ్ఎం ట్రస్ట్ ద్వారా ఒంటరిమహిళకు ఆర్థిక సహాయం

తొర్రూరు, మే 8 వాయిస్ టుడే : అనారోగ్యంతో భర్తను కోల్పోయిన ఒంటరి మహిళ కుటుంబానికి హెచ్ఎఫ్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సాయం అందజేసినట్లు హోలీ ఫైర్ మినస్ట్రీస్ ట్రస్ట్, హెచ్ఎఫ్ఎం చారిటీ వ్యవస్థాపకుడు గుండెపాక వెంకన్న ఇశ్రాయేలు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కొల్లాపురం గ్రామానికి చెందిన వెంపటి విజయ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబం ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడడం, భర్త అకాల మరణంతో ఆయన వెంపటి దివ్య జ్యోతి అప్పుల బాధ, పిల్లల చదువులకు ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకుని తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి తమవంతు చేయూతగా ఆర్థికసహాయం అందజేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు వెంకన్న ఇశ్రాయేలు తెలిపారు. సమాజంలో ఇలాంటి వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు మానవతా దృక్పథంతో ముందుకు రావాలని వెంకన్న ఇశ్రాయేలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎఫ ఎం ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ గుండెపక వెంకన్న ఇశ్రాయేల్, వైస్ చైర్మన్ సునీత తదితరులు పాల్గొన్నారు.



## యతి రాజారావు పార్క్ ఆధునీకరణకు చర్యలు

### మున్సిపల్ చైర్మన్ తూణం శ్రవణ్ కుమార్

తొర్రూరు, మే 8 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలోని యతిరాజారావు పార్క్ ఆవరణలో ప్రజలు, వాకర్స్ సౌకర్యం కోసం ఉన్న ఓపెన్ జిమ్ పరికరాలను మరమ్మత్తు చేయించి , ఆధునీకరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ పూనం శ్రవణ్ కుమార్ హామీ ఇచ్చారు. తొర్రూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సోమా రజినీరాజశేఖర్, ఏడవ వార్డు కౌన్సిలర్ మాడుగుల భవానీ లత, పదవ వార్డ్ కౌన్సిలర్ ముద్ధసాని సురేష్ తో కలిసి శుక్రవారం యతిరాజారావు పార్క్ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వాన మేరకు ఆయన పార్కును సందర్శించి పార్కులోని ఓపెన్ జిమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ జిమ్ లో ఉన్న పరికరాలకు తోడుగా మరికొన్ని ఆధునిక పరికరాలు తెప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా పార్కులో చిన్నారులు ఆడుకునేందుకు వీలుగా మరమ్మత్తులు చేపిస్తామన్నారు. అలాగే కూలిపోయిన ప్రహరీ గోడ స్థానంలో నూతనంగా ప్రహరీ గోడ నిర్మిస్తామన్నారు. అదేవిధంగా పార్కులో ఐరన్ ఫెన్సింగ్, లైటింగ్, పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరిస్తామన్నారు. యతి రాజారావు పార్కులో ప్రజలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి పనిని సంపూర్ణ నాణ్యతతో పూర్తి చేస్తామన్నారు. ఈ మేరకు మున్సిపల్ సమావేశంలో ఓపెన్ జిమ్ కోసం రెండు లక్షల రూపాయలు, శానిటేషన్ పనుల కోసం మరో రెండు లక్షల రూపాయలతో మొత్తంగా నాలుగు లక్షల రూపాయలు పార్కు అభివృద్ధి పనుల కోసం కేటాయించి తీర్మానం చేసి అనుమతి కూడా తీసుకోవడం జరిగిందన్నారు. ఓపెన్ జిమ్ ఆధునికరణకు సహకరించేందుకు ముందుకు వచ్చిన మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లకు ఫ్రెండ్స్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కత్తి రవీందర్, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు కిన్నెర యాకయ్య, కోశాధికారి మాదాసు రాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరుమాళ్ళ రవి గౌడ్, అసోసియేషన్ ప్రతినిధులు చరాయిశెట్టి వెంకన్న, బొంపెల్లి సోమేశ్వరరావు, బాలాజీ, రామన్న, కృపాకర్ రాజు, యాకూబలి, హరిమోహనా చారి, ఉపేందర్, లక్ష్మణ్, రమేష్, హరిబాబు, యాకన్న, వేణు, శ్రీధర్, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కల్లూరు ఏసీపీ కార్యాలయాన్ని ప్రారభించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం, మే 8( వాయిస్ టుడే ): ఆధునీకరించిన కల్లూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. శుక్రవారం సత్తుపల్లి కి చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ముందుగా ఏసీపీ వసుంధర యాదవ్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందన స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ అధికారులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల సత్తుపల్లిలో ఆధునిక సదుపాయాలతో, సౌకర్యవంతమైన వాతావరణంలో ఏసీపీ కార్యాలయాన్ని పునర్నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఏసీపీ కార్యాలయాల ఆధునీకరణ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించడం, కేసుల దర్యాప్తును వేగవంతం చేయడం, సైబర్ నేరాల కట్టడికి మరింత కృషి... రోడ్డు ప్రమాదాల నిర్మూలన, మాదకద్రవ్యాల కట్టడికి పటిష్టమైన చర్యలు చెప్పట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్ )రామానుజం, ఇన్స్పెక్టర్ శ్రీహరి, సిఐ ముత్తులింగం, కల్లూరు డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.

## చెట్ల కొమ్మలను తొలగించిన విద్యుత్ సిబ్బంది

### ప్రజాపాలనలో భాగంగా విధుల నిర్వహణ

### పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు

కాజీపేట,వాయిస్ టుడే: గత రెండు రోజులుగా బలంగా వీస్తున్న గాలిదుమారం కారణంగా విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు పడుతూ కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు స్థానిక కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి మేరకు విద్యుత్ అధికారులు తమ సిబ్బందితో వచ్చి 47వ డివిజన్ శాంతినగర్ కాలనీలో ప్రజాపాలనలో భాగంగా విద్యుత్ తీగలపై చెట్లకొమ్మల తొలగింపు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సందెల విజయ్ కుమార్ మరియు ఇతర నాయకులు విద్యుత్ తీగలు ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మలు కలిగిన ప్రతీ ఇంటింటికీ వెళ్లి దగ్గరుండి విద్యుత్ సిబ్బందితో తొలగింపజేశారు. విజయ్ కుమార్ స్వయంగా పర్యవేక్షిస్తూ స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,తక్షణమే స్పందించి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఫోర్ మెన్ అలీ భాయ్,లైన్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి,లైన్ మెన్ రాము,ఇతర సిబ్బంది,కాలనీవాసులు సోను, విజయ్, ప్రభాకర్, బాసు, రియాజ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యత్వాలకు ఆహ్వానం



ఖమ్మం, మే 08 ( వాయిస్ టుడే ): ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులు, డిజిటల్ మీడియా ప్రతినిధులు, యూట్యూబర్లు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లందరికీ ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆహ్వానం పలుకుతున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఐ. ప్రభాకర్ తెలిపారు. ఇటీవల ఘనంగా నిర్వహించిన ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి మీడియా వర్గాల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ప్రెస్ క్లబ్‌ను జర్నలిస్టుల హక్కులు, ఐక్యత, సంక్షేమానికి అంకితమైన వేదికగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రారంభ దశలో 10 మంది సభ్యులతో తాత్కాలిక కమిటీ ఏర్పాటు చేసినప్పటికీ, ఇప్పుడు పూర్తి స్థాయి కమిటీ పునర్వ్యవస్థీకరణ కోసం జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి మీడియా ప్రతినిధి ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రెస్ క్లబ్ బలోపేతానికి భాగస్వాములు కావాలని కోరారు. జర్నలిస్టులు, ప్రజలు ప్రెస్ మీట్లు నిర్వహించుకునేందుకు ఆధునిక సదుపాయాలతో ప్రెస్ క్లబ్‌ను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఫ్రీ వైఫై, మినరల్ వాటర్, ఏసీ -- నాన్ ఏసీ హాళ్లు, మరుగుదొడ్లు, సీసీ కెమెరాల నిఘా వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. సాధారణ ప్రెస్ మీట్‌లకు రూ.600, కమర్షియల్ ప్రెస్ మీట్‌లకు రూ.1000 రుసుము నిర్ణయించినట్లు ఐ. ప్రభాకర్ వెల్లడించారు.



## జావీద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం, మే 8(వాయిస్ టుడే ): నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావీద్ కుటుంబ సభ్యులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం పరామర్శించారు. జావీద్ నివాసానికి చేరుకున్న ఎంపీ, అక్కడ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జావీద్ కుమార్తెలు షెహలా జావీద్, మదిహలను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. మహమ్మద్ జావీద్‌తో తనకు ఎంతో కాలంగా సన్నిహిత, వ్యక్తిగత అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నిరంతరం శ్రమించిన నిబద్ధత గల నాయకుడని కొనియాడారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని, జావీద్ మరణం పార్టీకి, నగరానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో. నగర కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ చౌదరి, డీసీసీ సెక్రటరీ ముక్రం అలీ ఖాన్, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### పాలకుర్తిలో బలమైనశక్తిగాకాంగ్రెస్

### టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి

తొర్రూరు, మే 8 వాయిస్ టుడే : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని,పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా మారిందని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఉప సర్పంచ్ అల్లంనేని అనిల్ రావు, కోమాల్ల రఘువీర్ రావులు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సమక్షంలో పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ సుస్థిర పాలనకు ఆకర్షితులైన పలు పార్టీల నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని గుర్తు చేశారు. ప్రజాప్రతినిధులు,అధికారుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో అంతర్గత రహదారులు ఏర్పాటు చేసి పల్లెల ప్రగతికి బాటలు వేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో తాగు,సాగునీరు ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేయనున్నట్టు హామీ నిచ్చారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను సీఎం రెవంత్‌రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యాలు ప్రజా ప్రభుత్వంలో అందుతున్నట్లు తెలిపారు. పేదలకు సన్న బియ్యం అందించి వారి కడుపు నింపుతున్నామని తెలిపారు. అర్హులకు కొత్త రేషన్ కార్డులు సైతం అందిస్తున్నామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి ప్రతిపక్షాలకు కనిపించడం లేదని, రూ.2 వేల కోట్ల అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఉపసర్పంచ్ అనిల్ రావు మాట్లాడుతూ ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో వెలికట్టలో కాంగ్రెస్ ను బలమైన శక్తిగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అభివృద్ధి అధికార పార్టీతోనే సాధ్యమని నమ్మి కాంగ్రెస్ లో చేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కోమాళ్ళ దామోదర్ రావు, వార్డు సభ్యుడు వీరమనేని రమేష్ రావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
శనివారం 9 మే 2026

# చిన్నారుల కోసం రక్తదానం చేసిన తుమ్మల యుగంధర్, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్

ఖమ్మం, మే 8( వాయిస్ టుడే ): తలసేమియా వ్యాధితో పోరాడుతున్న చిన్నారులకు మేమంతా ఉన్నామంటూ ఖమ్మం నగరం గొంతు కలిపింది. టీఎస్ సీఎస్ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఇచ్చిన పిలుపుతో ఖమ్మం నగరం ఎరుపు రంగు విద్యుత్ కాంతులతో వెలిగిపోయింది. 'లైట్ అప్ రెడ్' కార్యక్రమంలో భాగంగా శుక్ర, శనివారాల్లో రాత్రి వేళల్లో తలసేమియా చిన్నారులకు భరోసాగా నిలిచేందుకు పలు భవనాలు ఎరుపు వెలుగులు విరజిమ్మాయి.



**ఎరుపు రంగు విద్యుత్ కాంతుల్లో భవనాలు**

ఖమ్మంలోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయం, డాక్టర్ కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, టీఎస్ సీఎస్ బిల్డింగ్, ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల భవనాలు ఎరుపు రంగు విద్యుత్కాంతులతో తలసేమియా చిన్నారులకు మేము సైతం భరోసాగా నిలుస్తాం అంటూ వెలుగులు విరజిమ్మాయి.

**ఆత్మీయంగా వేడుకలు..**

ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకలను తలసేమియా సొసైటీలో డాక్టర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి చిన్నారులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన ఆటపాట, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకోగా, 'ఖమ్మం టెడ్డి టీం' చిన్నారులతో కలిసి ఆడిపాడి వారిని అలరించారు.

**రక్తదానంతో స్ఫూర్తి**

ప్రపంచ తలసేమియా వేడుకల్లో భాగంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో తుమ్మల యుగంధర్, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ స్వయంగా రక్తదానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. వీరితో పాటు 'యువం ఫౌండేషన్' సభ్యులు సుమారు 50 మంది యువకులు రక్తదానం చేశారు.

తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ.. గత 13 ఏళ్లుగా డాక్టర్ ప్రదీప్ కుమార్ తలసేమియా చిన్నారుల కోసం చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. చిన్నారులకు ఉచిత వైద్యం అందించడంతో పాటు, రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రతి నెలా రక్తాన్ని అందిస్తూ వారికి ఆత్మబంధువుగా నిలిచారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో నేను కూడా ప్రతి ఏడాది రక్తదానం చేస్తానని ప్రకటించారు. ఖమ్మం నుండే మొదటి అడుగు వేసేలా ప్రభుత్వం హెచ్‌బీ ఏ2 పరీక్షలు నిర్వహించే విధంగా కృషి చేస్తానన్నారు. అతిథులు ఖమ్మం ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ రెహానా బేగం, సెక్రటరీ డాక్టర్ కోటేశ్వరరావు, ట్రెజరర్ డాక్టర్ కూరపాటి ప్రీతి మాట్లాడుతూ తలసేమియా బాధితులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. డాక్టర్ ప్రదీప్ కుమార్ చేస్తున్న విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీఎస్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సనాఉల్లా,డాక్టర్ సిద్ధార్థ్, వాలంటీర్లు నరేష్, అభిషేక్, మల్లేష్ , నజీర్, మోతిలాల్, సిరాజ్ ,సుచరిత,లక్ష్మి, సుగుణ, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రిస్టియన్ హక్కుల సాధన కోసం ర్యాలీ




ఖమ్మం, మే 8( వాయిస్ టుడే ): దళిత క్రిస్టియన్ హక్కుల సాధన కోసం శాంతి యూత ర్యాలీ ని క్రైస్తవులు అందరూ కలసి విజయవంతం చేశారని సిఎస్ఐ పీస్ కమిటీ చైర్మన్ పల్లా రాజశేఖర్ అన్నారు . శుక్రవారం ఉదయం 7 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రారంభమై ఎన్టీఆర్ సర్కిల్ వరకు తెలంగాణ దళిత క్రైస్తవ హక్కుల సాధన కమిటీ , ఖమ్మం జిల్లాలోని ఆల్ పాస్టర్స్ ఫెలోషిప్స్ ఆధ్వర్యంలో ఘనముగా జరిగినది . ఈ ర్యాలీ కి ముఖ్య అతిథిలు గా సిఎస్ఐ బిషప్ పద్మారావు పాల్గొని ఈ ర్యాలీ నిర్వహించడం వలన కోట్లాది మంది దళిత క్రైసవులందరకి మేలు జరుగుతుందని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు దయ చేసి దళిత క్రిస్టియన్ లకు న్యాయం చేయాలని కోరారు . బౌద్ధ మతాలకు ఎస్సీ హోదా ఇచ్చినట్లు దళిత క్రిస్టియన్ లకు ఎస్సీ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఏ కులం ఏ మతం మారినా లేనిది ఒక్క ఎస్సీ కులానికి క్రిస్టియన్ మతం మారితే బీసీ – సి అని ఇవ్వడం అన్యాయం అని అన్నారు . ప్రభుత్వాలు రాజ్యాంగం లో చట్ట సవరణ చేయాలని కేజీ బాలకిషన్ కమీషన్ ను ద్వారా వెంటనే విచారించాలని 1952 ఆర్డినెన్స్ ను ఎస్సీ కులాల చట్ట సవరణ చేసి మార్పు చేయాలని కోరినారు . దళిత క్రిస్టియన్ లకు ఎస్సీ హోదా ఇచ్చే వరకు ఆర్డినెన్స్ మార్పు చేసే వరకు పోరాటం చేస్తామని తెలిపినారు.

ఈ సమావేశంలో ముఖ్య నాయకులు పాల్గొని అందరం ఏకమై కలసి మన హక్కుల కోసం పోరాటం చేసి సాధించుకోవాలని మాల మహానాడు వీరభద్రం , ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మరియు నందిపాటి మనోహర్ కేవీపీస్ ఖమ్మం జిల్లా నాయకులు , ఖమ్మం జిల్లా క్రైస్తవ ముఖ్య నాయకులు చల్లగుండ్ల రమేష్ బాబు , వేముల సత్యం , పి జేకర్యా , హనుమంతరావు , పి సైమన్ , నేలాల బాలస్వామి , టి మధు , లాజర్ నాయక్ , బోడా దానియేలు , టైటస్ నాయక్ , డేవిడ్ చిన్ని , కె ఎలీషా శ్రీనివాస్ , రాధాకృష్ణ , ఏర్పుల కిషోర్ , సిఎస్ఐ పాస్టర్ రెవరెండ్ విశ్వం , జాన్ సామ్యూల్ , జంగం సుధాకర్ , ఆర్.సి.యం ఫాదర్ రాజారావు , ఎల్డర్ ప్రసాద్ , హెబ్రోన్ ఎల్డర్ ప్రభాకర్ రావు , ఖమ్మం పట్టణంలోని ముఖ్య క్రైస్తవ నాయకులు కొమ్ము బాబురావు , పాల్ సంజీవ రావు , పాల్ బాలస్వామి , మధిర నియోజకవర్గ నాయకులు పి . రాజ రత్నం , ఖమ్మం నియోజక వర్గం నాయకులు జి రత్నం , ప్రభు ప్రకాష్ , పాలేరు నియోజకవర్గ సెక్రటరీ కె . సామ్యూల్ పిన్ని , కారేపల్లి మండల ప్రేమ్ సాగర్ , రూరల్ మండలం పాల్ రాజ్ , వేణు మోజెస్ , సురేష్ , అబ్రాహాము (తిరుమలాయపాలెం), జీవరత్నం , (రఘునాథ పాలెం) , అబ్రహాం (బోనకల్) , త్యాగరాజు (కామేపల్లి) , కొణిజర్ల మండలం ప్రసాద్ , ఖమ్మం పట్టణ ప్రముకులు రవి కిరణ్ , పల్లా కిషోర్ , ఎం సంజీవరావు , జాకబ్ , సాల్మన్ బాబు , చిరంజీవి , ప్రశాంత్ , నియోజక వర్గం , మండలం , పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి పాల్గొన్నారు .




## ఎస్బిఐ రీజినల్ కార్యాలయం వద్ద ఉద్యోగుల మౌన నిరసన

ఖమ్మం, మే 8( వాయిస్ టుడే ): బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకుంటే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని ఆలిండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ నాయకులు కె. రాంబాబు హెచ్చరించారు. ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఎస్బీఐ ఖమ్మం రీజినల్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు మౌనం పాటించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కె. రాంబాబు మాట్లాడుతూ –ఆలిండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ప్రభుత్వం ముందు 16 డిమాండ్లను ఉంచిందన్నారు. మూడు దశాబ్దాలుగా నిలిచిపోయిన మెసెంజర్ల నియమాకాలు చేపట్టడం ఆర్మ్డ్ గార్డుల నియమాకం, ఎన్పీఎస్ ఉద్యోగులకు పెన్షన్ ఫండ్ మార్చుకునే అవకాశం కల్పించడం 2019 తర్వాత నియమితులైన ఉద్యోగులకు ఇంటర్ బదిలీలు సహా పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచడం –జరిగిందన్నారు. శాశ్వత ఉద్యోగాల అవుట్సోర్సింగ్ నిలిపివేయడం, తగిన సిబ్బందిని నియమింకపోవడం ఉద్యోగులకు ఇబ్బందికరంగా మారిందని రాంబాబు తెలిపారు. అర్హులైన రిటైర్ ఉద్యోగులకు నోషనల్ స్టాగినేషన్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మే నాలుగు నుంచి వివిధ రూపాల్లో ఆందోళన నిర్వహిస్తున్నామని నాలుగున బ్యాడ్జి ధరించడం, మే ఐదున భోజన విరామ –సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని మే ఆరున ట్విట్టర్ క్యాంపియన్ చేశామని దీనికి ఉద్యోగుల నుండి అపూర్వ స్పందన –లభించిందని రాంబాబు తెలిపారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే మే 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు దేశ వ్యాప్త సమ్మెను చేపడతామని దీనిని విజయవంతం చేయాలని రాంబాబు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.




## మార్గదర్శకాలకు అనుగుణంగా జనగణన

ధరూరు: కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జనగణన ఉండాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. శనివారం జన గణనకు సంబంధించి ఐడీవోసీ కార్యాలయం నుంచి గద్వాల పట్టణంలోని అంబేద్కర్ కూడలి వరకు అధికారులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్వీయ గణనకు ఇంకా అవకాశం ఉందని విద్యావంతులు ఎవరైనా ఉంటే తప్పనిసరిగా చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాల్లో జనగణన మొదలవుతుందని, ప్రజలు అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. కలెక్టర్‌తో పాటు ర్యాలీలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మత్స్యకార సంఘాలను బలోపేతం చేయాలి

ధరూరు: జిల్లాలో మత్స్యకార సంఘాలకు ప్రోత్సాహం అందించి బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. మత్స్యకారులకు రాయితీపై అందే పథకాల గురించి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రతి మత్స్యకారుడికి బీమా ఉండేలా చూడాలన్నారు.



## సమీకృత మార్కెట్ సముదాయాన్ని సద్వినియోగం చేసుకోండి: ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో సకల సదుపాయాలతో రూపొందించిన సమీకృత మార్కెట్ సముదాయాన్ని వ్యాపారస్థులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి కోరారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని పాత మార్కెట్ యార్డు ఆవరణలో సమీకృత మార్కెట్ సముదాయంలోని మొదటి అంతస్తులో రిజిస్ట్రేషన్ ఇన్సూరెన్స్ కార్యాలయాన్ని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పురపాలిక చైర్ పర్సన్ మాధవితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమీకృత మార్కెట్ సముదాయం పూర్తయి ఏడాదికి పైగా గడుస్తోందని, దుకాణాల అద్దె ఎక్కువగా ఉండటంతో వ్యాపారులు ఎవరూ ముందుకు రాలేదన్నారు. ఈ నేపథ్యంలో పరిస్థితులకు అనుగుణంగా జిల్లా కలెక్టర్‌తో సమన్వయం చేసుకుని నిర్ణయించిన రేట్లను సగానికి తగ్గించి ఆ ప్రతిపాదనలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వద్దకు పంపించగా.. ఆయన ఆమోదించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ ఫణీంద్ర, సబ్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణహిత చేవెళ్ల ద్వారా రెండు లక్షల ఎకరాలకు సాగునీరు

మందమర్రి: కుమురం భీం జిల్లా తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తయితే జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం కోసం భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు మహారాష్ట్రలో ఉన్న భాజపా ప్రభుత్వాన్ని ఒప్పించాలని సూచించారు. విద్యుత్ కొనుగోలు అవకతవకలపై విచారణ చేపట్టాలని మంత్రివర్గం తీర్మానించిందని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు, ఎంపీడీవో రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**